కర్నూలు । నంద్యాల
వార్త
13 డిసెంబర్ , 2024 శుక్రవారం పేజీలు 4

# ప్రజలంతా సోదరభావంతో జీవించాలి

**- రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్**



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** కుల మత బేధాలు లేకుండా ప్రజలందరు సోదరభావంతో జీవించాలని రాజ్యసభ మాజీ సభ్యులు టీజి వెంకటేష్ అన్నారు. కర్నూలు నగర పాస్టర్లకు ఏర్పాటుచేసిన క్రిస్మస్ క్యాండిలైట్‌సర్వీసు కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా పాస్టర్లతో కలిసి కేక్ కట్‌చేసి క్యాండిల్స్ వెలిగించారు. టీజీ వెంకటేష్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా తన కుమారుడు టీజీ భరత్ ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని విజయవాడలో కలెక్టర్ల సమావేశం ఉండడం వల్ల ఈసంవత్సరం పాల్గొనలేకపోయారన్నారు. అందుకే తాను పాస్టర్లలందరితో కలిసి ఈకార్యక్రమంలో పాల్గొంటున్నట్లు వివరించారు. యేసు ప్రభువుకు మనుష్యులకు అనుసంధానంగా ఉండేవారు పాస్టర్ల అని టీజీ తెలిపారు. మానవ జీవితం ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియదన్నారు. కులాలు, మతాల పోటీల్లో ప్రజలందరు బతుకుతున్నారని అయితే మంచి సోదరుల్లా బ్రతకాలని అన్ని మతాల దేవుళ్లు చెబుతున్నారని తెలిపారు. ఇక తాను ప్రజలందరికి మంచిచేస్తున్నానని చాల ప్రాంతాల్లో చర్చిలు నిర్మించానని వీలైనంత సహకారం అందిస్తు వచ్చానన్నారు. ఇదే సమయంలో పాస్టర్లు, ప్రజలు కూడ మచిచేసే వ్యక్తులు ఏవరో గ్రహించాలని కోరారు. ఇక గత ప్రభుత్వం పాస్టర్ల కోసం రూ.40 కోట్లు కేటాయిస్తే ఈ ప్రభుత్వం రూ.150 కోట్లు కేటాయించిందన్నారు. తన కూమారుడు టీజీ భరత్ నిజాయితీగా పనిచేస్తారన్నారు. కార్య క్రమం అనంతరం పాస్టర్లకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో పాస్టర్ బిఏ ప్రసాద్‌రావు, పాస్టర్లు బి ఆనందరావు, శ్యాంసన్, వానాల డేవిడ్ రాజ్, ధనరాజు, ఎం రాజు, రూబెన్ అంథోని తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు..

**: 6 వ తేదీ నుండి మొత్తం 3094 అర్జీలు స్వీకరణ**



**కర్నూలు, డిసెంబర్ 12, ప్రభాత వార్త :** జిల్లాలో గురువారం 29 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. గురు వారం ఆదోని రెవెన్యూ డివిజన్ లోని గోనెగండ్ల మండలం గోనెగండ్ల గ్రామం 21, నందవరం మండలం హలహర్వి గ్రామం 49, ఎమ్మిగనూరు మండలం కడివెళ్ల గ్రామం 33, కోసిగి మండలం నెలకొసిగి గ్రామం 18, గౌడగల్లు గ్రామం 13, మంత్రాలయం మండలం మాధవరం గ్రామం 9, మాధవరం తాండ 1, పెద్దకడబూరు మండలం తారాపురం గ్రామం 5, ఆదోని మండలం బసాపురం గ్రామం12, నాగనాతనహళ్లి గ్రామం 26, హోళగుంద మండలం హెబ్బటం గ్రామం 22, కౌతాళం మండలం వల్లూరు గ్రామం13, కుంబలనూరు గ్రామం 11. కర్నూలు రెవెన్యూ డివిజన్ లోని కర్నూలు అర్బన్ జొహరాపురం గ్రామము 13, ఓర్వకల్లు మండలం కాల్వ గ్రామం 148, కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామం 40, వెల్దుర్తి మండలం బుక్కాపురం గ్రామం 13, కోడుమూరు మండలం కోడుమూరు గ్రామం 37, కర్నూల్ రూరల్ మండలం జి.సింగవరం గ్రామం 18, గూడూరు మండలం బూడిదపాడు గ్రామం 13, సి.బెళగల్ మండలం కొండాపురం గ్రామం21. పత్తికొండ రెవెన్యూ డివిజన్లోని పత్తికొండ మండలం పందికోన గ్రామం16, క్రిష్ణగిరి మండలం క్రిష్ణగిరి గ్రామం 24, మద్దికేర మండలం మద్దికేర ఈస్ట్ గ్రామం 45, ఆలూరు మండలం ఆలూరు గ్రామం 32, చిప్పగిరి మండలం ఏరూరు గ్రామం13, ఆస్పరి మండలం డి.కోటకొండ గ్రామం 10, హాలహర్వి మండలం బిలేహాల్ గ్రామం 17, దేవనకొండ మండలం కరివేముల గ్రామం11... మొత్తం 29 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి 704 అర్జీలను అధికారులు స్వీకరించారు.

# కాల్‌మనీ..దందా..!

- ఆదివారం వచ్చిందంటే బాధితులకు వణుకు
- చాపకింద నీరులా సాగుతున్న వడ్డీ వ్యాపారం
- సామాన్యులను పీల్చి పిప్పి చేస్తున్న వడ్డీ వ్యాపారులు
- ఛిద్రమౌతున్న చిరు వ్యాపారుల బతుకులు
- ఎమ్మిగనూరులో మళ్లీ జడలు విప్పుతున్న వడ్డీ వ్యాపారం





**"ఆదివారం వచ్చిందంటే చాలు వారిలో భయం మొదలవుతుంది. ఈ వారం ఎంత వడ్డీ కట్టమంటారో..? ఎక్కడి నుంచి తేవాలో, కట్టలేకపోతే ఎలాంటి బెదిరింపులు ఎదురవుతాయో..? అనే భయం వారిని నిద్రపోనివ్వకుండా చేస్తుంది. అసలుకి.. అసలు వడ్డీకి.. వడ్డీ కట్టినా సరే డబ్బుల రూపంలో మనుషుల రక్తం తాగే వారి అత్యాశకు సరిపోయేది కాదు. ఉన్నదంతా ఊడ్చి వారి చేతుల్లో ధారపోసినా ఇంకా కట్టాల్సిందేననే సమాధానం విని బాధితుల గుండెలు బరువెక్కేవి. ఇదంతా దేని గురించి అనుకుంటున్నారా..? అదేనండి కాల్‌మనీ దందాకు బలవుతున్న తీరుపై వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం..!"**

**ఎమ్మిగనూరు క్రైం, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** చిన్నా చితక వ్యాపారులు వ్యాపారం చేసుకునేందుకు చేతిలో చిల్లిగవ్వ లేదు..! వ్యాపారం చేయాలంటే నాలుగు రూపాయలు చేతిలో ఉండాలి. ఆ నాలుగు రూపాయలు ఇవ్వగలిగింది ఎవరు..? ఇంకెవ్వరు వడ్డీ వ్యాపారులే..! దీనినే అదునుగా చూసుకొని వడ్డీ వ్యాపారం మళ్లీ జడలు విప్పుతోంది. పేద, సామాన్య, చిరు వ్యాపారుల కష్టార్జితాన్ని జలగల్లా పీల్చేస్తున్నారు. వడ్డీ పేరుతో దోపిడే ధ్యేయంగా అక్రమ వ్యాపారాన్ని విస్తరింపజేస్తున్నారు. వడ్డీ వ్యాపారంలో రూ.5 నుంచి రూ.10ల వడ్డీ వసూలు చేస్తున్నట్లు సమాచారం. చిరు వ్యాపారులకు ఉదయం రూ.800 ఇచ్చి సాయంత్రా నికల్లా రూ.1000 వసూలు చేస్తుండటంతో చిరు వ్యాపారులు నిలువు దోపిడికి గురవుతున్నారు. కష్టాలు చిరు వ్యాపారులకు..లాభాలు వడ్డీ వ్యాపారులకు అన్నట్లుగా మారింది. వడ్డీ వ్యాపారుల వలలో చిక్కి సామాన్య ప్రజలు ఆస్తులు పొగొట్టుకొని రోడ్డున పడుతున్నారు. కొంతమంది వడ్డీ వ్యాపారుల వేధింపులు తాళలేక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడ చోటు చేసుకున్నాయి. లక్ష రూపాయలు అప్పు తీసుకుంటే ఆరు నెలలు దాటితే రెట్టింపు వడ్డీతో వసూలు చేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. చిరు వ్యాపారులు అప్పు కోసం వడ్డీ వ్యాపారుల దగ్గరకు చెళ్లి వారు ఆడిగిన ప్రామిసరి నోట్, చెక్కులు, ఆస్తీ పత్రాలను తాకట్టు పెడితే తప్ప అప్పు ఇవ్వడం లేదు. దీంతో వడ్డీ వ్యాపారులు చిరు వ్యాపారుల అవసరాలను టార్గెట్ చేసుకొని నూటికి రూ.5 నుంచి రూ.10 వసూలు చేస్తున్నట్లు సమాచారం.సామాన్య ప్రజల కష్టార్జితం ఆధిక వడ్డీలకు ఆవిరవుతుంది. ఎమ్మిగనూరు పట్టణంలో తోపుడు బండ్ల నుండి బడా వ్యాపారుల వరకు రెక్కాడితే కానీ డొక్కాడని రోజు వారి కూలీలు వడ్డీ వ్యాపారుల రాక్షసకోరలకు బలవుతున్నారు. సంపాదన అంతంత మాత్రమే ఉన్న బడుగు జీవులు పొదుపు చేయలేని పరిస్థితి నెలకొంది. అత్యవసర పరిస్థితుల్లో చిరు వ్యాపారులు....

• వివరాలు 2లో

# రైతులను పట్టించుకోని కూటమి ప్రభుత్వం

**- వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి**

**కర్నూలు అర్బన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** రైతులను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి విమర్శించారు. గురువారం కల్లూరు మండలంలోని రేమడూరు గ్రామంలో రైతులు పండించిన వరిధాన్యాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కష్టాలు కూటమి ప్రభుత్వం వచ్చాక మద్దతు ధర అందక అల్లాడుతున్న అన్నదాతకు అండగా వైఎస్సార్‌సీపీ ఉంటుందని కాటసాని పేర్కొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏ పంట పండించిన కూడ గిట్టుబాటు ధర లేకపోతే (రైతు భరోసా కేంద్రం) ఆర్‌బికే ద్వారా ప్రతి గ్రామ పంచాయితీ ఏరియాలో రైతు భరోసా కేంద్రాలు పెట్టడం జరిగిందన్నారు. దీని ద్వారా పంట పండించిన ఏ పార్టీకి సంబంధం లేకుండా గిట్టుబాటు ధర కల్పించిన నాయకుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పెట్టి మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారు. వైసీపీ ప్రభుత్వంలో రైతులకు మాట చెప్పిన ప్రకారం వారికి అందరికి ఇబ్బంది లేకుండా గిట్టుబాటు ధర కల్పించిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# విజన్ ఆవిష్కరణకు.. జిల్లా ప్రజలు

**: నేడు విజయవాడలో స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ**

**: బస్సులకు జెండా ఊపి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన జాయింట్ కలెక్టర్ డా.నవ్య**



**స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లా నుంచి ప్రజలు వెళ్తున్నారని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని సీఎం చంద్రబాబు ఆవిష్కరిస్తున్న ప్రతిష్ఠాత్మక విజన్ డాక్యుమెంట్ కార్యక్రమం వీక్షించాలని చాలామంది ప్రజలకు ఆశగా ఉందన్నారు. ఆ మేరకు ప్రభుత్వం కొన్ని వాహనాలను ఏర్పాటు చేసి కొందరిని విజయవాడకు పంపిస్తుందని వివరించారు.**

**కర్నూలు, డిసెంబరు 12, ప్రభాతవార్త :** విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో డిసెంబరు 13వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించనున్న నేపథ్యంలో జిల్లా నుండి యూనివర్సిటీ ప్రొఫెసర్లు, పారిశ్రామిక వేత్తలు, స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు తదితరులు బస్సుల్లో విజయవాడకు తరలివెళ్లారు. ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన బస్సులను గురువారం కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ జెండా ఊపి సాగనంపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 13వ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ను ఆవిష్కరించనున్నారన్నారు. అక్కడ నిర్వహించనున్న కార్యక్రమానికి జిల్లా నుండి 5 ఆర్టీసీ బస్సుల్లో, 4 టెంపో వాహనాల్లో వివిధ శాఖల సిబ్బంది, వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్లు, పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయ సంఘాల మహిళలు, వెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారికి తగిన పాసులు కూడా కేటాయించడం జరిగిందన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు అందరు ప్రజాప్రతినిధులకు కూడా ఆహ్వాన పత్రికలు కూడా అందజేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమం నిమిత్తం అక్కడికి వెళ్లే వారి కోసం అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు అర్బన్ తహశీల్దార్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సుండిపెంట ప్రధాన రోడ్లకు.. మోక్షం ఎన్నడో..!

**: గుంతలు పద్ద రోడ్లతో కాలనీ వాసుల అవస్థలు...!**



**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్12, ప్రభాతవార్త**

పేరుకేమో శ్రీశైలం నియేజకవర్గం సుండిపెంట ప్రదాన రోడ్లకు మొక్షమేన్నడో...?అంటున్నారు కాలనీ వాసులు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సుండిపెంటలో అయా ఏరియాలల్లో అంతర్గత సిమెంటు రోడ్లకు శ్రీకారం చుట్టడం హర్శించదగ్గ విషయం.





ఈక్రమంలోనే కాలనీ వాసుల కళను నేరవేర్చే విధంగా అంతర్గత రోడ్ల నిర్మాణాలు జరగడంతో ప్రజాప్రతినిధి ఏమ్మేల్యే బుడ్డారాజశేఖరరెడ్డికి ప్రత్యేక దన్యవాదములు తెలపడం జరుగుతుంది.ఈక్రమంలోనే సుండిపెంట ప్రదాన రోడ్లు సమస్యలపై కూడా దృష్టి సారించి నూతన బిటి రోడ్లకు శ్రీకారం చుట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు. సుండిపెంటలో చాపలమార్కెట్, సులేమాన్‌సేంటర్, అంబేద్కర్‌సెంటర్, అక్కమ్మసెంటర్, బస్టాండు,వెస్ట్రన్‌కాలనీ తదితర ప్రాంతాల్లోని ప్రదాన రోడ్లన్ని గుంతల మయమై దాపురించినాయి.కాలనీ ప్రదాన రోడ్లని గుంతల మయమైపోవడంతో కాలనీ వాసులు, వాహనదారులు,పాదాచారులు,గర్భిణి స్త్రీలు, వృద్దులు, స్కూలు,కాలేజిల విధ్యార్దులు అనేక ఇబ్బందులకు గురిఅవుతూ అవస్థలు పడుతున్నారు. సుండిపెంటలో ఏండ్ల తరబడి పూర్వం వేసిన ప్రదాన రహాదారి బిటి రోడ్లు మాత్రమే దర్శనమిస్తున్నాయి. సుండిపెంటలో ప్రదాన రహాదారులు వేయాలని అయా ప్రజాసంఘాలు అనేక మార్లు నిరసన తెలిపిన సంఘటనలు కూడా లేకపోలేదు.ఈ దుస్థితిపై స్థానిక నియేజకవర్గం ప్రజాప్రతినిధి బుడ్డారాజశేఖరరెడ్డి పెద్ద మనస్సుతో చోరవచూపి సుండిపెంటకు నూతన రోడ్లకు శ్రీకారం చుట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



**సుండిపెంట స్థానికడు నాగేంద్ర:** సుండిపెంట కాలనీలో పూర్వ వేసిన బిటి రోడ్ల మాత్రమే దర్శనమిస్తున్నాయి. మహిళలు,గర్భిణి స్త్రీలు,వృద్దులు,పిల్లలు,కాలనీ వాసులు అనేక ఇబ్బందులు గురిఅవున్నారు. వానకాలం వస్తే వాహనదారులు జారి క్రింద పడుతున్నారు.మురుగు కాలవలన్ని ఎక్కడివి అక్కడే నిలిచి పోయాయన్నారు. నెలకొన్న సమస్యలపై ప్రజాప్రతినిధి పరిస్కారం చూపాలని కొరారు.

# శ్రీలక్ష్మినరసింహస్వామి జన్మస్థలం అహోబిలంను ఆధ్యాత్మిక పర్యాటకంగా.. అబివృద్ధి చేయండి



**నంద్యాల, డిశంబరు 12, ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల జిల్లా అళ్లగడ్డ నియోజక వర్గంలోని నల్లమల్ల అరణ్యంలో వెలసిన లక్ష్మినరసింహ జన్మస్థలం అహోబిలంను అధ్యాతిక పర్యాటకంగా అబివృద్ధి చేసేందుకుకేంద్ర ప్రభుత్వం నిదులు కేటాయించాని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షేకావత్‌ను నంద్యాల యంపి బైరెడ్డి శబరి మఠం పీఠాదిపతితో కలిసి వినతి పత్రము అందించారు. డిల్లీలోని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ ను అయన కార్యాలయంలో మర్యాదపూర్వకముగా యంపి శబరి కలిశారు. ఈసందర్భముగా అమె మాట్లాడుతూ నంద్యాల,జిల్లా అళ్లగడ్డ నియోజక వర్గంలో ప్రతి ఏటా జరిగే అహోబిలం పారువేట ఉత్సవాన్ని జాతీయ పత్రికల జాబితాలో సంస్కృతీ సంపదగా నమోదు చేయాలని యునెస్కో ఐసిహెచ్ గురి ంపు కోసం అంగీకరించేందుకు అంధ్రప్రదేశ్ రాష్ట్రము నుండి సిఫారసు చేసి వినతి పత్రాన్ని కూడా యంపి కేంద్ర మంత్రికి అందించారు.ఇది కేవలము అంధ్రప్రదేశ్ ప్రజల యెక్క సంస్కృతి సంప్రదాయాలకు గుర్తింపు తీసుకురావడములో కూడా సహాయపడుతుందని యునెస్కో గుర్తింపు వల్ల మా ప్రాంత పర్యాటక అబివృద్ధికిప్రజా చైతన్యానికి స్థానపిక కళల సంరక్షణకు పునాదులు వేయవచ్చుని కేంద్ర పర్యాటక శాఖ మంత్రికి వివరించారు. శ్రీలక్ష్మినరసింహస్వామి వారి సన్మస్థలం అహోబిలాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని యంపి కోరారు.

**అయ్యప్పభక్తులకు 8 ప్రత్యేక రైల్లు**

**-యంపి శబరి**

నంద్యాల జిల్లా కేంద్రము మీదుగా బనగానపసల్లె కోవెలకుంట్ల రైలు మార్గంలో 4 ప్రత్యేక రైళ్లు పాణ్యం, బేతంచెర్ల డోన్ రైలు మార్గంలో 4 ప్రత్యేక రైళ్లు అయ్య మాలాదారణ దీక్ష సా ్వములకు శబరిమల వెళ్లెందుకు తిరిగి వచ్చేందుకు మొత్తం 8 ప్రత్యేక రైళ్లు కేంద్ర రైల్వే శాఖ నడుపుతుందని నంద్యాల యంపి లోక్ సభ డిప్యూటి ఫ్లోర్ లీడరు డాక్టరు బైరెడ్డి శబరి గురువారము చెప్పారు. నంద్యాల జిల్లా వాసులకు ఇది శుభవార్త అని గుంటూరు నుండి కొల్లంకు 8 స్పెషల్ కొల్లం నుండి నంద్యాల వైపు 8 స్పెషల్ ట్రెయిన్సు నడుపుతున్నారని అమె వివరించారు. తన విజ్ఞప్తి మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీవైష్ణవ్‌ఈ 8 ప్రత్యేక రైళ్లు నంద్యాల జిల్లా అయ్యప్ప స్వామి భక్తులకు జిల్లా ప్రజలకు వేశారని నంద్యాల నుంచి బనగానపల్లె,కోవెలకుంట్ల, రూట్లో నంద్యాల నుంచి పాణ్యం బేతంచెర్ల డోన్ మీదుగా డిశంబరు జనవరి నెలలో ఈ ప్రత్యేక రైళ్లు నడవస్తున్నాని అయ్యప్ప స్వామి భక్తులు జిల్లా ప్రజలు ఈ ప్రత్యేక రైళ్లను సద్వినియోగము చేసుకోవాలని యంపిశబరి కోరారు.గతంలో ప్రకటించిన 2 స్పెషల్ ట్రెయిన్సులకు రాను పోను టైమింగ్ సరిగ్గా లేవని రైల్వే అదికారులకు తెలిపామని శబరిమల వెళ్లిన భక్తులకు తిరిగి రావడానికి మరొక ట్రెయిన్ లేక పోవడముతో ఇప్పుడు ప్రకటించిన స్పెషల్ ట్రెయిన్‌లు శబరిమల వెళ్లిన భక్తులు మాల విరమించి తరువాత తిరిగి వచ్చే వెసలుబాటు ఉంటుందని అమె తెలిపారు.

# కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి దిశగా గ్రామాలు: ఎమ్మెల్యే



**నందికొట్కూరుటౌన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామాలు అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. మండలంలోని మల్యాల గ్రామంలో నూతన గ్రామ సచివాలయం, హెల్త్ సెంటర్, అదేవిధంగా వడ్డెమాను గ్రామంలో నూతన గ్రామ సచివాలయాన్ని నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డితో కలిసి ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ హయాంలో గ్రామపంచాయతీలను గాలికి వదిలేశారని, గ్రామపంచాయతీల నిధులను పక్కదారి పట్టించార న్నారు. ఒక్క పైసా కూడా గ్రామపంచాయతీలకు నిధులు రాకపోవడంతో సర్పంచ్‌లు తల దించుకు న్నారన్నారు. చాలా గ్రామాల్లో సర్పంచ్‌లు గ్రామాల్లో ఎలాంటి పనులు జరుగకపోవడంతో గ్రామ ప్రజల మధ్యన ఉండలేక ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటూ ప్రజలకు ముఖం చూపే పరిస్థితి లేక చాలా అవస్థలు పడ్డారన్నారు. ఎంతో నమ్మకంతో ప్రజలు తమను సర్పంచ్‌లుగా గెలిపిస్తే అలాంటి ప్రజలకు ఒక్క పని కూడా చేయలేకపోయామని బాహాటంగానే సర్పంచ్‌లో వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించారన్నారు. దేశ ఆర్థిక ప్రగతికి మూలాలైనటువంటి గ్రామీణాభివృద్ధి కుంటుపడిందని గుర్తించిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేసిందన్నారు. ఎట్టకేలకు నిధులు మంజూరు కావడంతో ఐదేళ్ల తరువాత గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రహదారుల పనులు జరుగుతుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. గ్రామాల్లో మంచినీటి సరఫరాపై దృష్టి సారించామని, మంచినీటి ట్యాంకుల శుభ్రతను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించా లని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ సుబ్రహ్మణ్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, వడ్డెమాను గ్రామ సర్పంచ్ రామచంద్రుడు, తెదేపా నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, సత్యంరెడ్డి, నాగేశ్వరరెడ్డి, అల్లిహుసేన్, ముర్తుజావలి, సర్వోత్తమ రెడ్డి, రవియాదవ్, పలుచాని మహేశ్వరరెడ్డి, స్వాములు, మల్యాల మాజీ ఎంపిటిసి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధం

**- తహసీల్దార్ నారాయణరెడ్డి**



**బనగానపల్లె, డిసెంబర్12, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలో సాగునీటి సంఘాలకు ఈనెల 14న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ బి.నారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నారాయణరెడ్డి మాట్లాడు తూ మండలంలోని మైనర్ ఇరిగేషన్ చెరువులు, ఎస్సార్బీసీ ఆయకట్టు కింద మొత్తం 16 నీటి సంఘాలు ఉన్నాయన్నారు. సాగునీటి సంఘాలకు ఈనెల 14 ఎన్నికలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎస్సార్బీసీ, కేసీ కెనాల్ 7, మైనర్ ఇరిగేషన్ ఆయకట్టు చెరువులు 9 నీటి సంఘాలకు ఈ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, ప్రభుత్వ శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాల్‌మనీ..దందా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** రోజు వారి కూలీలు ఈ వడ్డీ వ్యాపారస్థులను డబ్బు కోసం వచ్చే వారిని ముందుగా మాటల్లో దింపి యోగా, క్షేమాలను ఆరాతీసి తాము మంచి వారమన్నట్లు నటించి వారి సమస్యను, అవసరాన్ని బట్టి రోజు వారి, వారపు, నెల వడ్డీలాగ వసూలు చేస్తున్నారు. రూ.10 వేలు కంటే ఎక్కువ డబ్బులు కావల్సిన వ్యాపారస్థులు ఏదేని వస్తువులు, తనాఖా, పూచికత్తును కోరుతారు. ఇలా అప్పు కట్టలేని పరిస్థితిలో చిరు వ్యాపారులు తాకట్లు పెట్టిన ఆస్తీని వడ్డీ వ్యాపారులు స్వాధీనం చేసుకుంటున్నట్లు సమాచారం. ఆస్తీ పత్రాలు లేకుండా చెక్‌లు, ప్రామిసరి నోట్‌లు వ్రాసి ఇచ్చిన వారికి కోర్టు ద్వారా కేసులు పెట్టి చిరు వ్యాపారులకు చుక్కలు చూపిస్తున్నారని భాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మానసిక ఒత్తిడి తట్టుకోలేక కొంతమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. మరి కొందరు అధిక వడ్డీలు కట్టలేక ఊరి వదిలి వెళ్లి పోతున్నట్లు సమాచారం. ప్రభుత్వ నిబంధనలు మేరకు ప్రైవేట్ వ్యక్తులు అసలు వడ్డీ వ్యాపారం చేసేందుకు విలులేదు. ఒక వేళ వడ్డీ వ్యాపారం చేయాలనుకుంటే ప్రభుత్వం నుండి లైసెన్స్ పొందాలి. ప్రభుత్వానికి పన్ను చెల్లిస్తూ..ప్రభుత్వ ప్రకారం వడ్డీ వ్యాపారం చేసుకొవచ్చు. అయితే ఎమ్మిగనూరు పట్టణంలో ఏ ఒక్క వడ్డీ వ్యాపారికి లైసెన్స్ లు లేకుండా వడ్డీ వ్యాపారం చేస్తున్నారు. అధిక వడ్డీ వసూలు చేస్తూ ప్రభుత్వానికి ఏలాంటి పన్ను చెల్లించకుండా ప్రజలను మాత్రం జలగల్లా వడ్డీ రూపంలో పీల్చుకుతింటున్నారని భాదితులు ఆరోపిస్తున్నారు. బ్యాంకుల్లో రుణాలు తీసుకొవాలంటే నిబంధనలు కఠినతరంగా ఉండటంతో గత్యంతరం లేక వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి వారి అధిక వడ్డీ వలలో చిక్కి రోడ్డు పాలవుతునా న్నమని భాదితులు వాపోతున్నారు. ఒక వేళ పోలిసులను ఆశ్రయించి అధిక వడ్డీ వ్యాపారుల బాగోతం పై ఫీర్యాదు చేస్తే..ఎక్కడ మాపై దాడి చేయిస్తారో నన్న భయంతో చిరు వ్యాపారులు పోలీసులను ఆశ్రయించేందుకు వెనకడుగు వేస్తున్నట్లు సమాచారం.

**- అనుమతి లేకుండానే..! :** ఎమ్మిగనూరులో ఏలాంటి అనుమతి లేకుండానే వ్యాపారులు విచ్చలవిడిగా వడ్డీ వ్యాపారం సాగిస్తున్నారు. ప్రదానంగా ఫైనాన్స్, తాకట్టు వ్యాపారాలు చేయాలన్నా నిబంధనలు ప్రకారం అనుమతి తీసుకోవాల్సి ఉంది. రెవిన్యూ, రిజిస్ట్రేషన్, పోలీసు శాఖ దా ్వరా లైసెన్స్‌లు కలిగి ఉండాలి. లైసెన్స్‌లు పొందిన వారు మాత్రమే నియమ నిబంధనలకు లోబడి వ్యాపారులు కొనసాగించాలి. కానీ ఎమ్మిగనూరులో చాలా మంది ఏలాంటి లైసెన్స్ లేకుండా అధిక వడ్డీ వ్యాపారం కోనసాగిస్తున్నట్లు సమాచారం. ఎమ్మిగనూరులో అధిక వడ్డీ (బడా) వ్యాపారులపై సంబంధిత శాఖాధికారులు ప్రత్యేక నిఘా ఉంచి వారి దోపిడికి కళ్లెం వేయాలని బాదితులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఏలాంటి అనుమతి లేకుండా అధిక వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారస్థులపై నిఘా ఉంచి వారిపై కఠిన చర్యలు తీసుకొవాలని ప్రజలు కోరుతున్నారు.

**- అధిక వడ్డీల పేరుతో వేదిస్తే చర్యలు తీసుకుంటాం..సిఐ శ్రీనివాసులు**



ఎమ్మిగనూరు పట్టణంలో ఏలాంటి అనుమతులు లేకుండా అధిక వడ్డీల పేరుతో ప్రజలను వేదిస్తున్నట్లు మా దృష్టికి తీసుకువస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం. నూతనంగా భాధ్యతలు చేపట్టి నుండి ఇప్పటి వరకు కాల్ మనీ బాధితులు ఎవరు కూడ రాలేదు. అధిక వడ్డీల పేరుతో ఎవరైనా వేదిస్తే వారిపై పోలీసులను ఆశ్రయిస్తే పూర్తి స్థాయిలో విచారణ చేసి వారిపై చర్యలు తీసుకుంటాం.

## గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు పాటు పడాలి

గోనెగండ్ల,డిసెంబరు 12 ప్రభాతవార్త

గ్రామాలలో ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధి కోసం పాటు పడ్డాలని ఎంపీడీవో మణిమంజరి అన్నారు.గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎంపీడీవో సమావేశంలో భవనం నందు గ్రామస్థాయిలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ప్రాంతీయకరణ అనే అంశంపై మండలంలోని సర్పంచ్‌లు,వీఆర్వోలు,సర్వేయర్లు,ఇంజనీర్ అసిస్టెంట్‌లు,డిజిటల్ అసిస్టెంట్‌లకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో ప్రారంభమయింది. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో మణిమంజరి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏపీని ఇండియాలో అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు.ప్రతి గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత పాటించాలని అన్ని గ్రామాలలో మౌలికవసతులు కల్పించేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులకు,అధికారులు సూచించారు. గ్రామాలలో ఉపాధి అవకాశాలు మెండుగా కల్పించి పేదరికి లేకుండా చూడాలన్నారు.గ్రామాలలో ప్రజలను చైతన్యవంతులను చేయాలని కోరారు.వీటి పై రెండు రోజులు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్‌డీ అనంతశయన,సతీష్, శివశంకర్,శ్రీనివాసులు,జరినా,సుధాకర్,ఏపీఎం జయన్న,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జరినా పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బెస్‌బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

చాగలమర్రి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న నరేష్ అనే విద్యార్థి రాష్ట్రస్థాయి అండర్-19 స్కూల్ గేమ్స్ బెస్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐడికే శాస్త్రీ తెలిపారు. గురువారం పాఠశాలలో ఎంపికైన విద్యార్థులను ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లా ్డుతూ కర్నూలు జిల్లా అవుట్‌డోం స్టేడియం నందు గత 24న జరిగిన జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచి ఈ విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ఈనెల 14, 15, 16 తేదిల్లో గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో జరిగే 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్-19 బేస్ బాల్ పోటీల్లో ఉమ్మడి కర్నూలు జిల్లా తరుపున పాల్గొంటారని తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పిడి దాదాపీర్, శ్రీనివాసులు, రవీంద్రారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి మహబూబ్ బాషా, ఎవి సుబ్రమణ్యం, పిఇటి భారతి తదితరులు పాల్గొన్నారు.
వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

## అభివృద్ధిపై అధికారులకు, సర్పంచ్‌లకు శిక్షణ

చాగలమర్రి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:

మండలంలోని పలు గ్రామాల గ్రామ పంచాయితీల అభివృద్ధిపై అధికారులకు, అయా గ్రామాల సర్పంచ్‌లకు, సచివాలయ సిబ్బందికి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం మండల అధికారులు గురువారం ప్రారంభించారు. ఈశిక్షణ కార్యక్రమాన్ని రాష్ట్ర పరిశీలకులు వెంకటరత్నం, ఎంపీడిఓ రాజేంద్రప్రసాద్‌లు జ్యోతిప్రజ్వలచేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడిఓ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, సుస్థిర పాలన కోసం ప్రభుత్వం రెండురోజుల పాటు సర్పంచ్‌లకు, అధికారులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు గ్రామాల్లో మురుగునీటి, తాగునీటి, మరుగుదొడ్లు, రోడ్ల తదతర వాటిపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పంచాయితీల్లో అభివృద్ధిపై ప్రత్యే క దృష్టిసారించడంతో అధికారులతో సర్పంచ్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ తులశమ్మ, గోవిందయ్య, శ్రీలక్ష్మీ, లక్ష్మీదేవి, శరిష్, శ్రీలత, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ జగ్గయ్య, డా.ఇమ్రాన్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీలమ్మ, ఏవో రంగనేతాజీ, ఏఈ షాజహాన్, మండల కో ఆర్డినేటర్ రాజ్‌కుమార్, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదోనివాసికి గద్దర్ అన్న జాతీయ అవార్డు

- హర్షం వ్యక్తం చేసిన సన్నిహితులు, కుటుంబ సభ్యులు

ఆదోనిలీగల్, డిశంబర్12, ప్రభాతవార్త;

ఆదోని పట్టణానికి చెందిన బి.శ్రీనివాస్‌కు పి.గన్నవరంలోని సాయితేజ కళాశాల ప్రాంగణంలో మమత స్వచ్ఛందసేవా సమితి నిర్వాహకులు కోరుకొండ జాన్ ఆధ్వర్యంలో గద్దర్ అన్న జాతీయ అవార్డును అందజేశారు. మమతా స్వచ్ఛంద సేవాసమితి అంతర్జాతీయ సొసైటి సంస్థ వారు దేశవ్యాప్తంగా కర్ణాటక, తమిళనాడు, ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ, పశ్చిమబెంగాల్, ఢిల్లీ నుంచి ప్రతి రాష్ట్రం నుంచి విశిష్ట సేవలు అందిస్తున్నవ ఆరిని ఎంపిక చేసి పి.గన్నవరంలోని ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర, రాయలసీమప్రపముఖుల చేత ప్రజా నౌక స్వర్గీయ శ్రీ గద్దర్‌అన్న జాతీయ అవార్డును జాతీయ సేవా పురస్కారం అందజేసినట్లు సమితి సభ్యులు తెలిపారు. ఈ అవార్డును గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ చేతులమీదుగా అందజేశారని ఆదోనివాసి, అవార్డు గ్రహీత బి.శ్రీనివాస్ తెలిపారు. తనకు అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. అవార్డు రావడంతో మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని చెప్పారు. ఈ కార్యరకమం టి.గన్నవరం మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి, చవాకుల భరత్, సంఘ సేవ సంస్కర్తలు పాల్గొన్నారన్నారు.

## రానున్న సంక్రాంతిలోగా ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నిర్మూలించాలి

- ప్రతిఒక్కరు పచ్చని చెట్లను నాటాలి - బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్, డిసెంబర్12, ప్రభాతవార్త:** రానున్న సంక్రాంతిలోగా ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నిర్మూలించి పచ్చని చెట్లను నాటాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి పేర్కొన్నారు. అలాగే బనగానపల్లెను ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో నా బనగానపల్లె నా ఆరోగ్యం కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దీనికి మద్దతుగా స్థానిక క్లాత్ మర్చంట్ అసోసియేషన్ తరుపున ప్రతిఒక్క షాప్ యజమాని నా బనగానపల్లె నా ఆరోగ్యం అనే లోగో ముద్రించిన టీ షర్ట్, టోపి, లోగో స్ి ్టక్కర్‌ను ప్లాస్టిక్ నిర్మూలన ర్యాలీకి అందించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే గురువారం బీసీ ఇందిరారెడ్డి చేతుల మీదుగా నా బనగానపల్లె నా ఆరోగ్యం లోగోతో కూడిన టీ షర్ట్‌లు, టోపిలు, స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, గుండా రవికుమార్, సాయిరామ్, జక్కా శ్రావణ్, టీచర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాం

గోనెగండ్ల డిసెంబరు 12 ప్రభాతవార్త

భూ సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు గాను ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని తహశీల్దార్ కుమారస్వామి అన్నారు.గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని పంచాయతీ కార్యాలయం దగ్గర రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేలో జరిగిన పోరపాట్లను సరిచేసేందుకు రైతుల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.గ్రామంలో ఈ సభకు రైతులు,ప్రజలు హజరయ్యారు.గ్రామ రైతులు తమ భూములలో గతంలో సర్వేలు సక్రమంగా నిర్వహించలేదు.మాకు రావాల్సి ఉన్న భూమి ఇక తక్కువగా ఉంది అంటు కొందరు హద్దులు సక్రమంగా చూపలేదని మరి కొందరు ఇలా పలు రకాల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు.పరిశీలించి ఆ సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి సతీష్,డీటీ జనార్ధన్‌రావు,ఆర్ఐ రామకృష్ణ,మలాంగ్,సుభాన్,అనిల్ పాల్గొన్నారు.

## బ్యాంకు ఆర్థిక వనరుల పై అవగాహన కల్పించుకోండి

: ఎన్జీవో దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ

: ఉమ్మడి జిల్లాల సిండి బ్యాంక్ శిక్షణ నిర్వాహకులు వెంకటేశ్వర్లు హాజరు





**ఆత్మకూరు డిసెంబర్12 ప్రభాతవార్త :** రిజర్వు బ్యాంకు సూచనల మేరకు గురువారం పట్టణంలోని మెక్మో కార్యాలయంలో పొదుపు సంఘాల మహిళలకు చిరు వ్యాపారులకు బ్యాంకు ఆర్థిక వనరులు అక్షరాస్యత పై ఎన్జీవో నిర్వాహకులు దామోదర్ రెడ్డి ఉమ్మడి జిల్లాల సిండి బ్యాంకు శిక్షణ కేంద్రం నిర్వాహకులు శ్రీనివాసులు ఆత్మకూరు మెప్మో సీఈవో వెంకటసుబ్బయ్య టీఎంసీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మకూరు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎం ఎ రషీద్ ఆత్మకూరు యూనియన్ బ్యాంక్ చీఫ్ బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ రాయలసీమ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు చీఫ్ మేనేజర్ మల్లికార్జున రెడ్డి భారతీయ స్టేట్ బ్యాంక్ అధికారి మాసుద్ లు హాజరయ్యారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో అధికారులు మాట్లాడుతూ పొదుపు మహిళలు బ్యాంకులో ఆర్థిక వనరులపై అవగాహన కల్పించడంలో ముందుండాలని అన్నారు పొదుపు మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించుకొని బ్యాంకర్లు ఇచ్చిన రుణాలను సకాలంలో చెల్లించే విధంగా ముందుకు వెళ్లాలన్నారు డిజిటల్ బ్యాంకింగ్ రంగం సేవల పైన అక్షరాస్యత వారు ఫోన్ పే గూగుల్ పే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు ప్రస్తుతం పొదుపు సంఘాల మహిళలు వివిధ రకాల చిరు వ్యాపారులు బ్యాంకుల ఆర్థిక ఆదాయ వనరులపై అవగాహన కల్పించుకొని బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు ఆత్మకూరు మెక్మో అధికారులు పొదుపు మహిళలకు అందించే సేవలు అభినందనీయమని ఎన్జీవో నిర్వాహకులు దామోదర్ రెడ్డి అభినందించారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పురపాలక సంఘం మేనేజర్ వెంకటేశ్వర్లు పొదుపు సంఘాల లీడర్లు చిరు వ్యాపారులు మున్సిపల్ అధికారులు మెక్మో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పెరిగిన విద్యుత్ బిల్లులను దగ్ధం చేసిన సిపిఎం

పగిడ్యాల, డిశంబరు 12,ప్రభాతవార్త

పగిడ్యాల బస్టాండులో పెంచిన విద్యుత్ బిల్లులను గురువారం సిపిఎం మండల కన్వీనర్ పి.పక్కీర్ సాహెబ్ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. సిపిఎం నాయకురాలు గంధం ఉశేనమ్మ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో పక్కీర్‌సాహెబ్ మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ చార్జీల భారాలు పెంచడం విడ్డూరమన్నారు. .స్మార్టుమీటర్లను దగ్ధం చేయాలనీ ఎన్నికల సందర్భంగా ప్రతిపక్షహోదాలో టిడిపి నేత చంద్రబాబు నాయుడు, నారాలోకేష్ పిలుపు నిచ్చారనీ అధికారంలోకి వచ్చాక విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై మోయలేని పెనుభారం వేస్తున్నారన్నారు. ట్రూ అప్ సర్దుబాటు ఎలక్ట్రిసిటీ డ్యూటీ పేరుతో అసలుకంటే కొసరు ప్రజలపై అధికంగా పడుతుందన్నారు. అక్టోబరు నెలలో రూ.386 బిల్లు వచ్చిన 10యూనిట్లు తగ్గినా రూ. 586లు బిల్లులు రావడం దారుణమన్నారు. గత ప్రభుత్వం జరిగిన తప్పులను సరిదిద్దామనీ చెప్పిన చంద్రబాబు అపని చేయడం లేదన్నారు. గత ప్రభుత్వం విద్యుత్‌భారాలు మోపితే ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ వ్యతిరేకించారనీ గుర్తుచేస్తున్నామన్నారు. అధికారంలేనప్పుడు ఒక మాట అధికారంలోకి వచ్చాక ఇంకోమాట మాట్లాడటం సరికాదన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలనీ లేనిచో ఉద్యమిస్తామనీ పి.పక్కీర్‌సాహెబ్ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం ప్రజాసంఘాలనాయకులు ఈశ్వరమ్మ, మద్దమ్మ, తిక్కస్వామి, ఈదెన్న, సామేలు, బీరమ్మ, చెంచమ్మ, నాగమ్మ, పుష్పావతి,పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి

**కొత్తపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** మండలంలోని ప్రతి అధికారి గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీపీ కిచ్చన్నగారి కుసుమలత జడ్పీటిసి సభ్యులు సోమ సుధాకర్‌రెడ్డి, ఎంపీడిఓ మేరీ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడిఓ కార్యాలయంలో సమావేశ భవనం నందు అధికారులు, సర్పంచ్‌లతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అధికారి ప్రజా ప్రతినిధులు పరస్పర సహకారంతో గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన ఏవిధంగా చేయాలో ప్రణాళికలు రూపొందించాలన్నారు. గ్రామాల్లో ఉన్న వనరుల బట్టి అత్యంత ప్రాధాన్యత గల అవసరాలను ఎలా నిర్ణయించాలో గ్రామ పంచాయితీలను క్రీయాశీలకంగా ఎలా చేయాలి అన్న ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గ్రామాల్లో మరుగుదొడ్డి, రక్షిత మంచినీరు. నిరంతర విద్యుత్ సదుపాయం, గృహవసతి, ప్రతి కుటుంబానికి జీవనోపాధి సదుపాయాలకల్పన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో తహాశీల్దార్ ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలకు నాయకులు ఎత్తులు.. పై.. ఎత్తులు..!

:- అధికార పార్టీలో రెండు ముక్కలాట

:- రైతుల కోసం అందరితో కలిసిపోతాం

:- మద్దతు కోసం సంప్రదింపులు చర్యలు ముమ్మరం

చిప్పగిరి,డిసెంబరు 12,ప్రభాతవార్త

ఈ నెల 14న జరగబోయే సాగునీటి సంఘాల ఎన్నికల్లో డిసి ప్రెసిడెంట్ కైవసం కోసం నాయకులు ఎత్తులు పై ఎత్తులు ముమ్మరం చేశారు. ఆలూరు బ్రాంచ్ కెనాల్ పరిధిలో డైరెక్టర్లు కలిసి 6మంది టిసి నెంబర్లు ఎన్నుకుంటారు. ఈ ఆరుమంది కలిసి ఒక డిసి ప్రెసిడెంట్‌ను ఆలూరు కాలువకు ఎన్నుకుంటారు. దీంతో అధికార పార్టీలోనే రెండు ముక్కలాట మొదలైంది. ఒక అధికార పార్టీ వర్గం రైతుల కోసం అందరితో కలిసిపోతాం అని ప్రతిపక్ష పార్టీతో కూడా మాట్లాడి ఇప్పటికే మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం ముమ్మరం చేస్తుండగా,మరో అధికార పార్టీలో ఇంకొక వర్గం మద్దతు కోసం బలాబలాలను కూడగట్టుకుంటూ ఒక వర్గాన్ని విరమించుకోవాలని మీకు ముందుకు అవకాశం పార్టీలో ఇస్తామంటూ, ఒక మండల స్థాయి పోలీసు అధికారుల నుండి సమాచారాన్ని పంపినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో డిసి ప్రెసిడెంట్ కోసం నేతలు పట్టు వీడని విక్రమార్కుల్లా ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు. అయితే ప్రతిపక్ష వైసిపి పార్టీలో అభ్యర్థులు ఎవరన్నది తెరపైకి రాలేదు. అధికార పార్టీలోనే ఒక వర్గానికి సపోర్ట్ చేస్తారా..లేక తమ వైసిపి పార్టీ నుండి అభ్యర్థులను దింపి ఆలూరు బ్రాంచ్ కెనాల్ డిసి ప్రెసిడెంట్ కైవసం చేసుకుంటారా అన్నది మండలంలో ప్రశ్నగా మిగిలింది. ఈ నేపథ్యంలో సాగునీటి సంఘాల ఎన్నికల వేడి చిప్పగిరి మండలంలో ఊపందుకుంది. ఎవరి బలాబలాలు ఏమిటన్నది తెలియాలంటే వేచిచూడక తప్పదు..

## ఊరంతా ప్రేమకథ షార్ట్ ఫిల్మ్‌కు అవార్డు రావడం సంతోషదాయకం - బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్, డిసెంబర్12, ప్రభాతవార్త:** మనిషికి పట్టుదల, సహనం, తల్లిదండ్రుల ఆశీస్సులు, స్నేహితుల మద్దతుతో యూట్యూబ్‌లో సినిమా తీసి ప్రేక్షకులను అలరించి 2023వ సంవత్సరంలో ఊరంతా ప్రేమ కథ చిత్రం చిత్రీకరించి ప్రేక్షకులను అలరించినందుకు రాష్ట్ర అవార్డు వచ్చిన సందర్భంగా బనగానపల్లె పట్టణంలోని స్థానిక ఆర్యవైశ్య భవనం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గానికి చెందిన పబ్‌జీ కుర్రాడు తీసిన ఊరంతా ప్రేమకథ చిత్రం ప్రేక్షకులను అలరించిందని అలాగే చిన్న సినిమాలు కాకుండా తెర పైన వచ్చే సినిమాల్లో కూడా అవకాశం రావాలని ఇందుకు తమ మద్దతు ఎల్లప్పుడు ఉంటుందన్నారు. అనంతరం టంగుటూరి శీనయ ్య మాట్లాడుతూ ఈ చిత్రంలో వారి తల్లిదండ్రుల ఆశయాలను ధృఢసంకల్పంతో తన సొంత నిధులతో సినిమాను తీసి చాలా చక్కగా నటించారని ముమ్మందు మరెన్నో మంచి అవార్డులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుండా రవికుమార్, ఎస్ఎస్ఎం, సాయిరామ్, జక్కా శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలి

గోనెగండ్ల డిసెంబరు 12 ప్రభాతవార్త

తమ పిల్లలకు సెల్‌ఫోన్ పట్ల మక్కువ తగ్గించే విధంగా పిల్లల తల్లిదం డ్రులు చర్యలు తీసుకోవాలని గోనెగండ్ల సీఐ గంగాధర్ అన్నారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫోన్‌లో కొన్ని రకాల గేమ్స్ వల్ల చెడు వైపు పిల్లలు మక్కువ చూపుతున్నారని ఆ ప్రభవం పిల్ల మెదుడుపై పడుతుందని ఆయన అన్నారు.ఫ్రీఫైర్ గేమ్,మరియూ పబ్లిగేమ్ ఫోన్‌లో ఆడుతూ వాటికి బానిసలు అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తల్లిదండ్రులతోను స్నేహితులతోను విచిత్రంగా ప్రవర్తిస్తు చదువు పట్ల ఆసక్తి చూపడం లేదన్నారు.దీంతో తల్లిదండ్రులపై,ఉపాధ్యాయులుపై ఇతరులపై దాడులు చేసేందుకు కూడా వెనకడాటంలేదని ఆయన తెలిపారు.ఇప్పటికి రాష్ట్రంలో ఈలాంటి సంఘటనలు జరిగాయాని ఉపాధ్యాయులపై విద్యార్థులు దాడులు జరుగుతున్నాయని,ఇందుకు కారణం ఇదేనని ఆయన తెలిపారు.ఫోన్ తీరుబట్టి వారి ప్రవర్తనను బట్టి మానిసిక వైద్యులకు చూపించి చికిత్స చేయించాలని కోరారు.

## ఈనెల14న సాగునీటి వినియోగదారుల ప్రాదేశిక ఎన్నికలు

- ఎన్నికల నోటిఫికేషన్ విడుదలతో వేడెక్కిన రాజకీయం..

- పావులు కదుపుతున్న అధికార పార్టీ నాయకులు..

**వెల్దుర్తి,డిసెంబర్12,ప్రభాతవార్త :** మండలంలోని 5 గ్రామాలకు సంబంధించి సాగునీటి వినియోగదారుల ప్రాదేశిక ఎన్నికలు ఈనెల 14న ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో నిర్వహించనున్నారు.ఈనెల11న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. యల్.నగరంలోని పెద్దచెరువు,వెల్దుర్తిలో వీరన్నగట్టు చెరువు,కాంథాన్ చెరువు,సూదేపల్లి,గోవర్ధనగిరి,నర్సాపురం గ్రామాల్లోని చెరువులకు సంబంధించి ఎన్నికలు జరుగనున్నాయి.ఆయా గ్రామాల్లోని నాయకులు తమ అనుచర వర్గాలకు పదవులు కట్టబెట్టెందుకు సిద్ధమవుతున్నారు.దీంతో ఆయా గ్రామాల్లో ఎన్నికల వేడి మొదలైనట ్లయ్యింది.మండలంలోని యల్.నగరం పెద్దచెరువుకు మండల తహాశీల్దార్ చంద్రశేఖరవర్మ,వెల్దుర్తి వీరన్నగట్టు చెరువుకు ఎంపిడిఓ సుహాసినమ్మ,కాంథాన్‌చెరువుకు మండల వ్యవసాయాధికారి (ఏఓ) అక్బర్‌బాష,సూదేపల్లి చెరువుకు ఆర్‌డబ్ల్యూయస్ ఏఇ మునెయ్య,గోవర్ధనగిరి చెరువుకు ఇరిగేషన్ ఏఇ ప్రవీణ్‌సాగర్,నర్సాపురం చెరువుకు ఇరిగేషన్ ఏఇ చంద్రశేఖర్‌లు ఎన్నికల అధికారులుగా ఉన్నారు.నామినేషన్లు వేసేందుకు రాజకీయనాయకులు పావులు కదుపుతున్నారు.

## విలేకర్లపై దాడి చేసిన మోహన్‌బాబును అరెస్టు చేయాలి

**పెద్దకడుబూరు,డిసెంబరు 12,ప్రభాతవార్త :** న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన విలేకర్లపై సినీనటుడు మోహన్‌బాబు సహనం కోల్పోయి దాడి చేయడం హేయమైన చర్య అని తక్షణమే అతడిని అరెస్టు చేయాలని ఏపియుడబ్ల్యుజె తాలుక ఉపాధ్యక్షులు జగతప్ప పుల్లయ్య,మండల అధ్యక్షులు బొగ్గుల సోమన్నలు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో ఏపియుడబ్ల్యుజె రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తహశీల్దార్ కార్యాలయం ముందు మండల విలేకర్లు ధర్నా చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఫోర్త్‌ఎస్టేట్‌గా పిలవబడే పత్రికారంగంలో పనిచేస్తున్న విలేకర్లపై దాడులు జరగడం దారుణమన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు విలేకర్లకు రక్షణ కల్పించేలా చట్టాలు తీసుకురావాలని ఆదేశించినా రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. విలేకర్లపై తరచుగా దాడులు జరుగుతున్నాయని దాడులు చేసిన వారికి శిక్ష పడకపోవడం వల్లే జర్నలిస్టులపై దాడులు మరింత పెరుగుతున్నాయన్నారు. విలేకర్లపై దాడులు చేస్తే కఠిన శిక్షలు పడేలా రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకురావాలని కోరారు. అనంతరం కార్యాలయంలో తహశీల్దార్ అందుబాటులో లేకపోవడంతో సిబ్బందికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బొగ్గుల ఈరన్న,జెబి భీమన్న,మంచోది రామన్న,ఎంసి నారాయణ,ఎలియాస్,లింగమూర్తి,మల్లికార్జున,రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల పెంపుదలను వెంటనే ఉపసంహ్మరించుకోవాలి

**నందికొట్కూరు,డిసెంబర్ 12,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపుదల నిర్ణయాన్ని వెంటనే ఉపసంహ్మరించుకోవాలని సి.పి.ఎం.పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద కరెంట్ బిల్లులను ధగ్ధం చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వర్‌రావు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల ముందు అధికారం కోసం ప్రజలను నమ్మించడానికి విద్యుత్ చార్జీలు ఐదు సంవత్సరాలు పెంచబోమని, రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగులకొడతామని, ధ్వంసం చేసా ్తమని చంద్రబాబునాయుడు,లోకేష్ ప్రజావేదికల మీద చెప్పారని నేడు అధికారం చేపట్టగానే వాటికి విరుద్ధంగా ప్రజలపై లక్ష కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని మోపబోతున్నారని ఆయన విమర్శించారు. విద్యుత్ ట్రూ అప్ చార్జీలు,సర్దుబాటు చార్జీలు,ఎలక్ట్రిసిటి డ్యూటీ చార్జీల పేరుతో అసలు కంటే కొసరు ఎక్కువ వేస్తున్నారని ఆయన తెలిపారు. స్మార్ట్ మీటర్లు షాపులకు, రైతు బోర్లకు, గృహాలకు బిగిస్తున్నారని, సెల్ఫోన్‌కు రీచార్జ్ చేసుకున్నట్లు ముందుగానే విద్యుత్ స్మార్ట్ మీటర్లకు డబ్బులు చెల్లిస్తేనే కరెంటు ఉంటుందని లేక పోతే అర్ధరాత్రి పూట కరెంట్ పోయే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అనేక మందికి గ్రామీణ ప్రాంతాలలో రీచార్జ్ చేసుకునే సదుపాయం, నెట్‌వర్క్ లేని వసతులు ఉన్నాయని ఇటువంటి సంధదర్భంగా ముందుగానే రీచార్జ్ చేసుకునే అవకాశం గ్రామీణ ప్రాంత పేదలు చీకట్లో ఉండే పరిస్థితులు నెలకొంటాయని కావున ప్రభుత్వ ఆనాలోచిత నిర్ణయాలను వెంటనే విరమించుకోవాలని లేని పక్షంలో ప్రజలతో భారీ ఎత్తున ఆంధోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు టి.గోపాలక్రిష్ణ, బెస్తరాజు, నాగన్న, ఉస్మాన్‌బాష, బోయనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల భారాలను ప్రజలు వ్యతిరేకించాలి

**ఆత్మకూరు,డిసెంబర్12,ప్రభాతవార్త:** టిడిపి కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను భారీగా పెంచి ప్రజలపై బారాలు వేయడాని ప్రజలు వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్, పట్టణ నాయకులు రామ్ నాయక్, ఏ సురేంద్ర, ఇస్మాయిల్, వీరన్నలు అన్నారు. పెరిగిన విద్యుత్ బిల్లులను వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ పట్టణ కమిటి ఆధ్వర్యంలో పట్టణంలోని గరీబ్‌నగర్, ఏకలవ్యనగర్, అర్బన్‌కాలనీ, గొల్లపేట కాలనీలో విద్యుత్ బిల్లులను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ట్రూఅప్ చార్జీలు, ఇందనపు చార్జీలు, సర్దుబాటు చార్జీల పేరుతో 40శాతం ప్రజలపై బారాలు మోపిందన్నారు. చిన్నషాపు యాజమాని గత నెలలో ఆరువందలు కడితే ఈనెల రూ.1100లు వచ్చ ిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం 2021-22 సంవత్సరానికి ఈ నాలుగు రకాల చార్జీలు వేయడానికి సిద్ధం చేసింది గనుక అది తప్పనిసరిగా కట్టాల్సిందేనని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అదాని మూడువేల మెగావాట్ల విద్యుత్‌ను సరపరా చేస్తామని ఒప్పందంలో పేర్కొన్న నేటికి అమలు కాలేదన్నారు. దీనిపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సిలార్, కిరణ్, దాసమ్మ, సువర్ణమ్మ, చిన్నవలి, లక్ష్మిదేవి, వెంకటరమణమ్మ, రేణుకమ ్మ, పద్మావతి, రజియా, యోగేంద్ర, ఆయా కాలనీల మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## రూ.50వేలు ఆర్థిక సహాయం చేసిన బుట్టా రేణుక

**ఎమ్మిగనూరు క్రైం, డిసెంబర్ 11 ప్రభాతవార్త:**



ఎమ్మిగనూరు మండల పరిధిలోని మసీదుపురం గ్రామానికి చెందిన అబ్బిలి రాముడు రోడ్డు ప్రమాదంలో ఒక కాలు కోల్పోయాడు. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ వైసిపి ఇంచార్జి బుట్టా రేణుక, బుట్టా శివ నీలకంఠలు రాముడికి కృత్రిమ కాలుకు రూ.50వేలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈకార్యక్రమంలో మసీదుపురం గ్రామ నాయకులు రాముడు, ఆంజనేయులు, సుంకన్న, నరసింహులు, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్‌తోనే మరింత అభివృద్ధి

కర్నూలు విద్య, డిసెంబర్ 12, ప్రభాతవార్త:

వికసిత్ భారత్ ద్వారా చిరు వ్యాపారులను మరింత బలోపేతం చేయడానికి ఎంతగానో ఉపకరిస్తుందని ఆమెజాన్ ఎమర్జింగ్ మార్కెట్ సీనియర్ విపి అమితాబ్ అగర్వాల్ పేర్కొన్నారు. భారత్‌లో అమెజాన్‌కు ఉన్న అవకాశాల గురించి సంతృప్తి వ్యక్తం చేశారు. చిరువ్యాపారులను డిజిటలైజేషన్ చేయడం ద్వారా ఎగుమతుల పెంపుతో పాటు ఉద్యోగ అవకాశాలు సృష్టించడం వంటి ప్రభుత్వ దార్శినీయకత ప్రాధాన్యాలతో మేం పెట్టుబడులు పెట్టెందుకు సిద్దంగా ఉన్నామన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీకి వికసిత్ బారత్ పట్ల ఉన్న నిబద్ధత స్పష్టం అవుతుందన్నారు. వికసిత్ భారత్‌దిశగా ప్రభుత్వ లక్ష్యాలు అధిగమించాలంటే వాటాదారుల సహకారంతో అది ఆదిసాధ్యమని రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ జైరామ్ గడ్కారీ తెలిపిన అంశాలు చెప్పుకోచ్చారు. ఆమెజాన్ ఇండియా కంట్రి మేనేజర్ సమీర్ కుమార్ మాట్లాడుతూ 2020లో ప్రారంభం సంబవ సమిట్లు మేం ప్రకటించిన ప్రతిజ్ఞ కనుగుణంగా నాలుగేళ్ళల్లో సమయం కృషి పెట్టుబడి పెట్టామన్నారు. దీంతో పది మిలియన్ల చిన్నవ్యాపారులను ఏడాది ముందుగానే డిజిటలైజేషన్‌చేయడంతో పాటుగా 12 మిలియన్లకు పైగా చిరువ్యాపారులు భాగస్వాములు కావడానికి వీలు కల్పించిందన్నారు. మేడ్ ఇండియా గ్లోబల్ బ్రాండ్‌లను రూపొందించడంలో ఇది సహాయ పడుతుందన్నారు. తమకు అంకితమైన ఖాతా నిర్వాహకులు 24/7 మద్దతు తదితర వాటికి తమ సంస్థ సహకారం అందిస్తుందని సమీర్‌కుమార్ వెల్లడించారు.

## కెజిబివి పాఠశాల కాంపౌండ్ వాల్‌కు భూమి పూజ

- ఎస్ఎస్ఏ గ్రాంటు కింద రూ. 23లక్షలు నిధులు మంజూరు..

**వెల్దుర్తి,డిసెంబర్12,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని కెజిబివి పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి గురువారం తెదేపా సీనియర్ నాయకులు,మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ పాఠశాల ప్రిన్సిపాల్ షాకీరబేగంతో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు కృషితో ఎస్ఎస్ఏ గ్రాంటు కింద రూ.23లక్షల రుపాయల నిధుల మంజూరు అయ్యాయన్నారు.కాంపౌండ్ వాల్‌ను నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం చేయాలని ఆయన కాంట్రాక ్టర్‌కు సూచించారు.పాఠశాలలో ఏమైనా సమస్యలు ఏమైనా ఉంటే తమకు తెలపాలని ప్రిన్సిపాల్‌ను కోరారు.తమ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు,మాజీ ఎంపిపికి పాఠశాల తరపున ప్రిన్సిపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## క్రిష్ణగిరి చెర్లోకొత్తూరులో గ్రామసభ



**బనగానపల్లె, డిసెంబర్12, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ రీ సర్వే గ్రామసభ కార్యక్రమాన్ని మండలంలోని చెర్లోకొత్తూరు, క్రిష్ణగిరి గ్రామాల్లో గురువారం తహసీల్దార్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భూ రీ సర్వే కార్యక్రమంలో భూములకు సంబంధించిన పలు సమస్యలు, వాటి పరిష్కారానికి భూ రీ సర్వే కార్యక్రమంలో సమస్యలు పరిష్కారమయ్యేలా రెవెన్యూ అధికారులు పనిచేస్తునా న్నరని గ్రామసభలో భూ సమస్యల పై రైతులు ఇచ్చిన అర్జీలను పరిశీలించి త్వరితగతిన భూ సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తామని తెలిపారు. ఈ గ్రామసభలో రైతులు తమ పట్టా భూముల పక్కన ఉన్న అనుభవంలో ఉన్న ప్రభుత ్వ భూములను సాగుచేసుకునే హక్కులు కల్పించాలని క్రిష్ణగిరిలో 30 అర్జీలు, చెర్లోకొత్తూరు 10 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ గీతగాయత్రి, మురళీ, వీఆర్వో గోవిందప్ప, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు బాబయ్య, రంగస్వామి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 18న నియోజకవర్గస్థాయి దివ్యాంగుల సమావేశం

- దివ్యాంగుల జేఏసీ అధ్యక్షులు అందనం దేవరాజు

**బనగానపల్లె, డిసెంబర్12, ప్రభాతవార్త:**



ఈనెల 18వ తేదిన నియోకవర్గస్థాయి దివ్యాంగుల సమావేశం బనగానపల్లె పట్టణంలోని పొదుపు భవనం నందు నిర్వహించనున్నట్లు దివ్యాంగుల జేఏసీ అధ్యక్షులు అందనం దేవరాజు తెలిపారు. ఈ సందర్భంగా అందనం దేవరాజు మాట్లాడుతూ దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. అదే విధంగా దివ్యాంగులకు త్రీ వీలర్ స్కూటీలు, రుణాలు, బ్యాక్‌లాగ్ పోస్టుల, అంతోద్యోయ కార్డుల విషయంలో, తదితర 22 రకాల దివ్యాంగుల సమస్యలను పరిష్కరించే దిశగా దివ్యాంగులందరూ ముందగుడు వేయాలని ఆయన దివ్యాంగులకు పిలుపునిచ్చారు. ఈ వికలాంగుల సమావేశానికి జిల్లా దివ్యాంగుల కార్పొరేషన్ ఏడీ ఫాతిమా మరియు బనగానపల్లె మండల అధికారులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. కావునా నియోజకవర్గంలోని దివ్యాంగులందరూ ఈ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంజామల, కోవెలకుంట్ల మండల దివ్యాంగుల జేఏసీ నాయకులు మద్దిలేటి, చెన్నయ్య, నారాయణరెడ్డి, బనగానపల్లె మండల అధ్యక్షులు బి.మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి-ఎంపిడిఓ



**జూపాడుబంగ్లా, డిశంబర్ 12, ప్రభాతవార్త:** క్షేత్రస్థాయిలో సుస్థిర అభివ ృద్ధి సాధించే దిశగా గ్రామ పంచాయితీలు పనిచేయాలని, అందుకు ప్రభుత్వశాఖల అధికారుల ఉమ్మడి కృషి ఎంతో అవసరమని ఎంపిడిఓ గోపిక ృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రమైన జూపాడు బంగ్లాలోని ఎంపిడిఓ కార్యాలయంలో సుస్థిర అభివ ృద్ధి లక్ష్యాలపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 2015 సెప్టెంబర్‌లో న్యూయార్కులో జరిగిన పర్యావరణ సదస్సులో 2015-30 మధ్యకాలంలో అన్ని దేశాలు సాధించాల్సిన 17 సుస్థిరాభి ృద్ధి లక్షాలను ఆమోదించిందన్నారు. పేదరిక నిర్మూలన, ఆకలి చావులను పూర్తిగా తగ్గించడం, మంచి ఆరోగ్యం, నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, పరి శుభ్రమైన నీరు, పరిసరాలన్నారు. అదే విధంగా పునరుజ్జీవన ఇంధన వాడకం, ఉపాధి, ఆర్థిక వ ృద్ధి పరిశ్రమలు,నూతన ఆవిష్కరణలు అవస్థాపనా సౌకర్యాల కల్పన తదితర లక్ష్యాలు అన్నారు. సుస్థిరాభివ ృద్ధి లక్ష్యాలను స్థూలంగా 17గా విభజించినప్పటికి అవి ఒకదానితో మరోకటి అవినాభావ సంబందాన్ని కలిగి ఉన్నాయన్నారు. పేదరి నిరూ ్మలన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేల కోట్ల రూపాయిలు వెచ్చిస్తుందని గుర్తు చేశారు. సదరు పదకాలకు అర్హులైన వారికి ప్రయోజనం చేకూర్చేందుకు గ్రామ పంచాయితీలు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సువర్ణమ్మ, ఇంజనీర్లు బషీర్,నాగేంద్ర, వివిధ గ్రామాల సర్పంచులు, సచివాలయ ఉద్యోగులు, ఎంపిహెచ్ఈఓ గుట్టలయ్య తదితర అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే టిడిపి ధ్యేయం..!



**ఆదోని,డిసెంబరు 12,ప్రభాతవార్త** కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు అన్నారు. టిడిపి ఇంచార్ ్జ,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు గురువారం మండల పరిధిలోని పెద్దతుంబళం గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమాపతినాయుడు మాట్లాడుతూ ప్రతిఒక్కరు రూ.100లు చెల్లించి టిడిపి సభ్యత్వం తీసుకోవాలన్నారు. సభ్యత్వం తీసుకోవడం వలన దురదృష్టవశాత్తు ఏదైన ప్రమాదం జరిగితే రూ.5లక్షల వరకు ప్రమాద భీమా వస్తుందన్నారు. అలాగే కుటుంబ సభ్యులకు విద్య,ఉద్యోగ,వైద్య సహాయం అందుతుందన్నారు. బడుగు, బలహీన,దళిత, శ్రామిక,కర్షక, కార్మిక,మైనార్టీ వర్గాలకు నాలుగు దశాబ్దాలుగా అండగా నిలిచి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. కార్యకర్తల కోసం కోట్లు ఖర్చుచేసిన చరిత్ర టిడిప ి దేనన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామస్వామి,కృష్ణారెడ్డి,బసవరాజు, నాగరాజు,సయ్యద్ భాష,వీరేష్,శంకర్,అన్వర్ భాష, విరుపాక్షి, షరీఫ్,నాగరాజు,కాశీమయ్య,రామ్‌రెడ్డి, నరసప్ప,సాధిక బేగం,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండ ప్రజలపై భారాలు మోపడం సరైంది కాదు..!

**- సిపిఎం ఆలూరు ప్రాంతీయ కన్వినర్ పి హనుమంతు**

**ఆలూరు,డిసెంబరు 12,ప్రభాతవార్త:**రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండ ప్రజలపై భారాలు మోపడం సరైంది కాదని సిపిఎం ఆలూరు ప్రాంతీయ కన్వినర్ పి హనుమంతు,నాయకులు షాకీర్‌లు అన్నారు. ఆలూరు ప్రాంతీయ కమిటీ ఆద్వర్యంలో గురువారం అంబేద్కర్ సర్కిల్ నందు సిపిఎం సీనియర్ నాయకులు కెపి నారాయణస్వామి అధ్యక్షతన నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలన్నారు. గత వైసిపి ప్రభుత్వం అవలంభించిన విధానాలనే కూటమి ప్రభుత్వం అవలంభిస్తుందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండ ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపడం తగదన్నారు. గత ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచితే రాష్ట్రవ్యాప్తంగా బాదుడే..బాదుడు..అని ప్రచారం చేసి ప్రస్తుతం అధికారంలో ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం సిగ్గులేకుండ ట్రూ అప్ చార్జీలు,సర్దుబాటు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ పేరుతో విద్యుత్ చార్జీలను పెంచారని వారు విమర్శించారు. అధికారంలో లేనప్పుడు ఒక మాట అధికారంలోకి వచ్చిన తర్వాత మరొక మాట మాట్లాడడం సరికాదన్నారు. ఈ భారాలను తక్షణమే ఉపసంహరించుకోకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు సిపిఎం ప్రాంతీయ కమిటీ సభ్యుడు కృష్ణమూర్తి, మైనా,అగ్రహారం వీరన్న,ఆటో యూనియన్ నాయకులు శీను,నాగరాజు,శివ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సమస్యలపై దశల వారి ఆందోళన



**దేవనకొండ,డిసెంబరు 12,ప్రభాతవార్త:** మండలంలో సాగునీటి సమస్యలపై దశల వారి ఆందోళనలు చేపట్టబోతున్నట్లు సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో మండల కమిటీ సభ్యులు అశోక్,యూసుఫ్‌లతో కలిసి వారు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరశేఖర్ మాట్లాడుతూ మండలంలో హంద్రీనీవా పెండింగ్ పనుల నేపథ్యంలో పూర్తిస్థాయిలో రైతాంగానికి సాగునీరు అందడం లేదని పంట కాలువల నిర్మాణం నాయకులకు ప్రజలు మభ్యపెట్టే వాగ్దానంగా మారుతుందన్నారు. మండలంలో ప్రతి ఎకరాకు సాగునీరు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వాల దగ్గర చిత్తశుద్ది లేకపోవడం వల్ల ఆ ప్రయత్నం అందని ద్రాక్షగా మిగులుతుందన్నారు. భవిష్యత్తులో సాగు,తాగునీరు,ఉపాధి,విద్య,వైద్యం,మౌలిక సదుపాయాలపై సిపిఎం పార్టీ ప్రజల సహకారంతో పోరాటం నిర్వహిస్తుందన్నారు. అనంతరం నూతన కమిటీని జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి నారాయణల ఆద్వర్యంలో మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా వీరశేఖర్,కమిటీ సభ్యులుగా అశోక్,సూరి,యూసుఫ్ భాష,మహబూబ్ భాషలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మధ్య దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు..!

**- తహశీల్దార్ సతీష్**



**హొళగుంద,డిసెంబరు 12,ప్రభాతవార్త:** మద్య దళారులను నమ్మి రైతులు ఎవ్వరు కూడా మోసపోవద్దని తహశీల్దార్ సతీష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని హెబ్బటం గ్రామ సచివాలయ ఆవరణలో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భూసమస్యలు తలెత్తకుండా ఉండేందుకే గ్రామ రెవెన్యూ సదస్సు లు నిర్వహిస్తున్నారన్నారు. దీంతో గ్రామంలో అధికారులు పర్యటించి రైతుల నుండి అర్జీలు స్వీకరించి భూసమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. సిఎం చంద్రబాబుకు ఇలాంటి మంచి ఆలోచన రావడం సంతోషించదగ్గ విషయమన్నారు. గ్రామంలో భూసమస్యల గురించి దాదాపు 22అర్జీలు అందాయని వీటికి త్వరలోనే పరిష్కారం చూపుతామని ఆయన తెలియజేశారు. త్వరితగతిన భూ సమస్యలు పరిష్కరించి రైతులను న్యాయం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్, సర్పంచ్ కృష్ణవేణి,విఆర్ఓ లక్ష్మీనారాయణరెడ్డి,సర్వేయర్ ప్రియాంక,విఆర్ఓ తిప్పన్న,నాగరాజు,నరేంద్ర,కంప్యూటర్ ఆపరేటర్ బసవ,తెదేపా నాయకులు నరసప్ప,సవారి, వన్నూరప్ప,పక్కీరప్ప,అయ్యాళప్ప,గుబ్బల్లి లక్ష్మన్న,భీమా,మల్లికార్జున,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సత్వరమే భూముల సమస్యలు పరిష్కరిస్తాం



**మాధవరం (మంత్రాలయం),డిసెంబర్ 12,ప్రభాతవార్త:** రెవిన్యూ సదసు ్సలలో రైతులు తెలియజేసే తమ భూముల సమస్యలను సత్వరమే పరిష్కరి స్తామని మండల తహశీల్దార్ సల్కాపురం రవి అన్నారు.బుధవారం మండల పరిధిలోని మాధవరం,ఎం.తాండ గ్రామాల్లో రెవిన్యూ సదసు ్స నిర్వహించారు.రైతుల వద్దనుండి భూముల సమస్యలను అర్జీలరూపంలో స్వీకరించారు.రైతుల సమస్యలను రికార్డులలో నమోదు చేశారు.త్వరలోనే రెవిన్యూ సిబ్బంది రైతుల భూముల వద్దకువెళ్ళి సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేశారు.కావున ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదావకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆదాము,విఆర్ఓలు నరసప్ప,ఆనందు,గ్రామ సర్వేయర్‌లు కీర్తి,ఉరుకుందాచారి,దేవాదాయశాఖ సిబ్బంది సుబ్బయ్య,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించాలి

**- చిప్పగిరి ఎంపిడిఓ అల్లాబకాష్**



**చిప్పగిరి,డిసెంబరు 12,ప్రభాతవార్త:** గ్రామాలలో సుస్థిరాభివృద్ధిని సాధించాలని ఎంపిడిఓ అల్లాబకాష్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన చిప్పగిరిలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈఓపిఆర్‌డి బాలన్న ఆద్వర్యంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,మహిళా పోలీసులు,వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లతో పాటు మండల స్థాయి అధికారులతో కలిసి గ్రామ సర్పంచ్‌లతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ అల్లాబకాష్ మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వాల పాత్ర ఎంతైనా ఉందని గుర్తించిన నిపుణుల బృందం సూచన మేరకు పంచాయతీ మంత్రిత్వ శాఖ,9థీమ్ లాగా విభజించిందన్నారు. ప్రతి డిపార్ట్‌మెంట్ వారి థీమ్‌లపై జిల్లా స్థాయిలో ట్రైనింగ్ అయ్యి ఇక్కడకు ట్రైనింగ్‌కు వచ్చిన సిబ్బందికి, సర్పంచ్‌లకు ట్రైనింగ్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి అధికారి తప్పనిసరిగా హాజరై సమావేశంలోని అంశాలను గుర్తించి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సావిత్రి,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రసన్న,ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మల్లికార్జున,హౌసింగ్ ఏఈ భవ్య,వెంకటేశ్వర్లు,ఏఎన్ఎంలు పద్మావతి, విజయలక్ష్మి,సువర్ణ,పంచాయతీ కార్యదర్శులు సురేంద్రనాథ్,జయరాం నాయక్,సుధీర్ కుమార్, నరసింహ,ప్రమీలతో పాటు ఆయా గ్రామాల సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు మరింత బాధ్యతను పెంచింది



**ఆలూరు,డిసెంబరు 12,ప్రభాతవార్త :** అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ బెస్త గోవిందరాజులు అన్నారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ దినోత్సవం సందర్భంగా ఈ నెల 10న విశాఖపట్నం పబ్లిక్ లైబ్రరీలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ బెస్త గోవిందరాజులు, లీగల్ సెక్రటరీ శరణప్ప,కొత్త మీడియా సెక్రటరీ వీరభద్రప్పలకు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా గురువారం అవార్డు గ్రహీత బెస్త గోవిందరాజులు మాట్లాడుతూ కర్నూలు జిల్లా తరుపున జిల్లాలో ఉన్న సమస్యల పరిష్కారంలో భాగంగా తమకు ఈ అవార్డు లభించిందన్నారు. ఈ అవార్డు తమపై మరింత భాద్యతను పెంచిందని తాము కూడా బాధ్యతగా పనిచేసి నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌కు రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు తీసుకొస్తామన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మకర విళక్కి



**దేవనకొండ,డిసెంబరు 12,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలో అయ్యప్ప స్వామి మకర విళక్కి గురువారం ఘనంగా నిర్వహించారు. మకర విళక్కి సందర్భంగా అయ్యప్ప స్వామి విగ్రహాన్ని గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు చేపట్టి గ్రామోత్సవం నిర్వహించారు. అయ్యప్ప స్వామి విగ్రహం ముందు అమ్మాయిలు కలసాలు ప్రదర్శించారు. మకర విళ్లకి చూసేందుకు గ్రామప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి తిలకించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కిట్టు,అయ్యప్ప స్వాములు ,చిట్టెం నాగేష్,వేణు, కృష్ణమూర్తి,మారుతి, గోవిందు,రాముడు,అంజి, రాజు, రామాంజనేయులు, శ్రీనివాసులు, జయరాంతో పాటు గ్రామస్తులు గుంటూరు శివ, జయకుమార్, రాజశేఖర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం



**హొళగుంద,డిసెంబరు 12,ప్రభాతవార్త :** హొళగుంద మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు,వెల్ఫేర్,డిజిటల్ అసిస్టెంట్లు,ఆర్‌బికె, సచివాలయ సిబ ్బంది, సర్పంచ్‌లకు లోకలైజేషన్ ఆఫ్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ (ఎల్ఎస్‌డిజి) తీమ్స్‌పై గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపిడిఓ విజయలలిత తెలిపారు. తాము ఎంచుకున్న గ్రామాల్లో పారిశుద్ధ్యం,ఇంటి,నీటి పన్ను,బ్లీచింగ్,వీధిలైట్లు తదితర సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపిడిఓ అన్నారు. గ్రామాల్లో దోమల బెడద ఎక్కువగా ఉందని ప్రతి గ్రామం నుండి సమస్యలపై అర్జీలు అందుతున్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని శిక్షణ ఇచ్చినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ ప్రారంభము -ఎంపిడిఓ సుమిత్రమ్మ



**పగిడ్యాల, డిశంబరు 12,ప్రభాతవార్త :**స్థానిక సుస్థిరాభివృద్ధి లక్షాలపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభించినట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ అన్నారు. స్థానిక మండల అభివృద్ధి కార్యాలయ సమావేశభవనంలో గురువారం శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ మాట్లాడుతూ గురు, శుక్రవారం రెండురోజులు ఈ శిక్షణా కార్యక్రమం ఉంటుందనీ శిక్షణ పొందిన వారు లక్షాలపై అవగాహన కల్పించడం జరుగుతుందనీ అన్నారు. శిక్షకులు ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ శివకుమార్, ఎంపిహెచ్ఎన్ మల్లేశ్వరి, ఎపిఎం ఎన్.కళావతి, పిఆర్ ఎఈ జావేద్‌భాష, పిఎస్ వీరన్నయాదవ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శేషమ్మ ఆయా లక్ష్యాలపై మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఈఓఆర్‌డి బిఎల్ నాగేంద్రయ్య , ఎఓ నాగరాజు, ప్రాతకోట సర్పంచ్ పిట్టలశేషమ్మ, సంకిరేణిపల్లె సర్పంచ్ ప్రభాకరెడ్డి, పాతముచ్చుమర్రి సర్పంచ్ ఆంజనేయులు, నెహ్రూనగర్ సర్పంచ్ కూరాల రాజేశ్వరి, పగిడ్యాల సర్పంచ్ పెరుమాల శేషన్న, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామ సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## 15న యేసుప్రభు నామధ్యాన ప్రార్థన మందిర వార్షికోత్సవం

**నంద్యాల హాస్పటల్,డిసెంబర్ 12,ప్రభాతవార్త:** పట్టణంలోని నందమూరి నగర్‌లో ఈ నెల 15వ తేదీన యేసు ప్రభునామ ధ్యాన ప్రార్థన మందిరం గ్రాండ్ 8వ వార్షికోత్సవము మరియు క్రిస్మస్ సెలబ్రెషన్ దదైవజనులు రెవ.జి.సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎం.డి.ఫిరోజ్ పాల్గొంటారని వారు తెలిపారు. ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తారని అనంతరం దైవజనులు ఏసన్న వాక్యోపదేశకులు తన ప్రసంగం ద్వారా ప్రజలకు క్రిస్మస్ సందేశం ఇస్తారని తెలిపారు.

## సదరం సర్టిఫికేట్ల జారీలో మరింత జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలి

**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** సదరం సర్టిఫికేట్ల జారీలో పాల్గొనే వైద్యులతో సహా ఉద్యోగులందరు వైకల్య ధృవీకరణ పత్రాలను ప్రాసెస్ చేయడంలో మరింత జా గ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు సూచించారు. సూపరింటెండెంట్ చాంబర్‌లో గురువారం సమావేశానికి పలువిభాగాల హెచ్ఓడిలైన న్యూరో సర్జరీ, న్యూరాలజి సైకియాట్రి,ఆర్థోపెడిక్, ఈఎన్‌టి, సదరం సిబ్బందికి సంబంధించిన అంశాలపై సదరం క్యాంపు రికార్డులు, రిజిస్ట్రేషన్ సంబంధిత వివరాలు, పెండింగ్‌లో ఉన్న జాబితాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ సదరంపై ఏవరైనా అవినీతికి పాల్పడితే బాధ్యలైన వైద్యులు/ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంగవైకల్యంలేని ధరఖాస్తు దారులకు నకిలీ సదరం సర్టిఫికేట్లు జారీచేసినందుకు లేదా సదరం సర్టిఫికేట్లలో వైకల్యం శాతాన్ని పెంచినందుకు వైద్యులు, ఇతర ఉద్యోగులపై ఫిరా ్యదులు వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమానికి డిప్యూటి సూపరింటెండెంట్‌లు డా.శ్రీరాములు, సిఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, ఆర్థో హెచ్ఓడి డా.శ్రీనివాసులు, న్యూరాలజి హెచ్ఓడి డా.శ్రీనివాసులు, సైకియాట్రి హెచ్ఓడి డా.శ్రీనివాసులు, న్యూరో సర్జరీ డా.నాగేశ్వర్‌రావు, హెచ్ఓడి డా.రాంబాలాజీ నాయక్, ఈఎన్‌టి హెచ్ఓడి డా.వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధం

**-పకడ్బందిగా ఎన్నికలు నిర్వహిస్తాం : తహశీల్దార్ ఉమారాణి**



**కొత్తపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** మండలంలో జరిగే నీటి సంఘాల ఎన్నికలు పకడ ్భందిగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని తహశీల్దార ఉమా రాణి సూచించారు. ఆమె గురువారం మండలంలోని గోకవరం, కొత్తపల్లి, గువ్వలకుంట్ల, శివపురం గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ఆయకట్టు గ్రామాల్లో నీటి సంఘాల ఎన్నికలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో వాటర్ రివ్యూజర్ అసోసియేషన్ (డబ్ల్యుయుఎ)లో ఆరు విభాగాలకు గాను టెరిటోరియల్కాన్సి యస్ (టిసి) 54 ఉన్నాయని వాటిని బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు చేపడతామన్నారు. ఈ ఎన్నికల కోసం గోవరంలో 3, కొత్తపల్లిలో 1, గువ్వలకుంట్లలో 1, శివపురంలో 1 బూత్‌లు ఏర్పాటు చేశామన్నారు. మండలంలోని మొత్తం 4 వేల మంది ఓటర్లు ఎన్నికల్లో పాల్గొననున్నారు. ఈ ఎన్నికలు పకడ్భందిగా నిర్వహించేందుకు 200 మంది సిబ్బందిని నియమించామన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ పెద్దన్న, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నంద్యాలలో ప్రారంభమైన రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చదరంగం పోటీలు



**నంద్యాల, టెక్కె, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** నంద్యాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకింగ్ చదరంగం పోటీలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆంధ్ర చెస్ సంఘం ఆధ్వర్యంలో, నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో గురువారం నంద్యాలలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో చదరంగం పోటీలు ప్రారంభమయ్యాయి. నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డా.జి.రవికృష్ణ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ఈ పోటీలను రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డా.జి.రామకృష్ణారెడ్డి, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డా.మధుసూధన్‌రావు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాశి నాగమహేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులు మాటా ్లడుతూ చదరంగం మెదడుకు పదును పెడుతుందని ఈక్రీడ వల్ల బాలలల్లో మానసిక వికాసం కలుగుతుందన్నారు. అలాగే బాలలల్లో ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందని నిరంతర సాధనతో విజయం సాధించవచ్చని తెలిపారు. డా.రవికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి 170 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర సంఘం తరుపున జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. భవిష్యత్తులో జాతీయస్థాయి ర్యాంకింగ్ చదరంగం పోటీలు నంద్యాలలో నిర్వహిస్తామని ప్రకటించారు. టోర్నమెంట్ నిర్వాహకులు రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ వివిధ వయసు కేటగిరిల్లో మొదటి పదిస్థానాలు నిలిచిన క్రీడాకారులకు నంద్యాల లయన్స్‌క్లబ్ యువజన విభాగం సౌజన్యంతో బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు శిరిగిరి రమేష్, మామిళ్ళ నాగరాజు, టోర్నమెంట్ నిర్వాహకులు జిఆర్ గోవింద, సుజాత, రాజ చక్రవర్తి, ఇమామ్, నాగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భూ రీసర్వే సమస్యలు డిసెంబర్ 31లోగా పరిష్కరించాలి

**వెలుగోడు, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** గత ప్రభుత్వం నిర ్వహించిన భూ రీ సర్వేలో రైతుల నుండి వచ్చిన సమస్యలను డిసెంబర్ 31 నాటికి అన్నింటిని పరిష్కరించాలని సర్వే మరియు భూ రికార్డుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జయరాజు భూ సర్వే అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వంలో మండలంలోని రేగడగూడూరు, గుంతకందాల, అబ్దులాపురం, మోత్కూరు. బోయరేవుల ఐదు గ్రామాల్లో రీ సర్వే పూర్తిచేసి సోటన్ ప్లాంట్ కూడ పూర్తిచేయడం జరిగింది. అయితే గత ప్రభుత్వంలో జరిగిన భూ రీ సర్వేలో రైతులకు సరైన న్యాయం జరగలేదని ప్రభుత్వం గుర్తించి రీ సర్వే సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ రెవిన్యూసభలను నిర్వహించారు. ఈగ్రామ సభల్లో మండల వ్యాప్తంగా మరల రీ సర్వే కోసం 510 అర్జీలు వచ్చాయన్నారు. ఇందులో భాగంగానే గురువారం ఆ శాఖ ఏడి జయరాజు మరియు ఇన్‌స్పెక్టర్ కృష్ణకుమార్ మండల సర్వే అధికారులతో సమావేశం నిర్వహించి భూ రీ సర్వే వందశాతం పూర్తి అయ్యేలా సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా సర్వేయర్ల సంఘం అధ్యక్షులు మండల సర్వేర్ బందెల ఉపేంద్ర, మండల సర్వే అధికారులు పాల్గొన్నారు.

## మూడు నెలల ముందే అనుకున్న లక్ష్యసాదనలో మార్కెట్ యాడు



**కోవెలకుంట్ల, డిశంబరు 12,ప్రభాతవార్త :** రాష్ట్ర మార్కెటింగ్ నిబందనల ప్రకారము కమీసనరు అదేశాల ప్రకారము నిర్ణయించిన కాలం కంటే టార్గెట్ ముందే పూర్తి చేయడము కాకుండా ఒక లక్ష అదనము వసూలు చేశామని కోవెలకుంట్ల మార్కెట్ యాడు సెక్రటరీ జయప్రకాశరెడ్డి చెప్పారు.గురువారము మార్కెట్ యాడు నందు నిర్వహించిన విలేకర్ల సమావేశములో సెక్రటరీ మాట్లాడుతూ కోవెలకుంట్ల వ్యవసాయ మారె ్కట్ టార్గెట్ 2025 మార్చి నాటికి రూ 84లక్షలు వసూలు చేయాలని మార్కెటింగ్ శాఖ కమీషనరు అదేశాలు జారీ చేయడము జరిగిందని చెప్పారు.దీనితో తన సిబ్బంది సహకారములో డిశంబరు 10 వ తేదినాటికే రూ 85 లక్షలు వసూలు చేశామని చెప్పారు. డిశంబరు అఖరు నాటికి కోటి రూపాయలు రీచ్ అవుతామని చెప్పారు. కమీషనరు ఇచ్చిన కాలపరిమితి మార్చి 31 నాటికి కోటి 50లక్షల వరకు వసూలు చేయగలమని అయన తన అశాబావాన్ని వ్యక్తం చేశారు.

## భూ సమస్యల పరిస్కారానికి వేదిక రెవెన్యు సదస్సులు



**కోవెలకుంట్ల, డిశంబరు 12,ప్రభాతవార్త :** రైతుల పొలాల గట్లు ఇతర సమస్యల పరిస్కారమునకు రెవెన్యు సదస్సులు వేదికలని తహశీలుదారు ప్రవీన్‌కుమారరెడ్డి అన్నారు. రెవెన్యు సదస్సుల్లో బాగంగా కోవెలకుంట్ల పట్టణంలోని ఒకటవ సచివాలయంల నందు ఈఓ ప్రకాశ్‌నాయుడు నేతృత్వంలో గురువారము రెవెన్యు సదస్సు నిర్వహించారు. ఇందులో తహశీలుదారు మాట్లాడుతూ రైతుల భూవివాదాల పరిస్కారమునకు రెవెన్యు సదస్సును ఉపయోగించుకోవాలని చెప్పారు. ఈసందర్భముగా మూడు అర్జిలు వచ్చాయని తహశీలుదారు చెప్పారు. ఈకార్యక్రమంలో స్పెషల్ అఫీసరు సినియర్ అసిస్టెంటు పుల్లయ్య,విఆర్ఓ అదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో ఇజ్రాపై కత్తితో దాడి

**నంద్యాల, డిశంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** నంద్యాల నడిరోడ్డుపైన పట్టపగలు ఇద్దరు వ్యక్తులు కత్తితో దాడి చేయగా ఇజ్రా చేతికి బలమైన గాయం అయింది.ఇజ్రా చెప్పిన



వివరాల మేరకు నంద్యాల నడిగడ్డకు చెందిన షేక్ మహ బూబ్ భాషకు తన అక్క కుమార్తెను ఇచ్చిఏడాది క్రితము వివాహము జరిపించామని చెప్పారు. అయితే అల్లుడు అదనపు కట్నము కోసం నిత్యము మా అమ్మాయిని వేదిస్తు విసక్షణా రహితముగా సిగరెట్టుతో కాల్చుతుండగా భరించలేక అతనితో వివాహ బందాన్ని తెంచుకోవడానికి నంద్యాల ఒకటవ పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేయడము జరిగింది. అయితే ఇక్కడి పోలీసులు మాత్రం ఒక్కడి మీదనే కేసు నమోదు చేస్తామని అంటున్నారు. అయితే పిర్యాదు చేయడానికి ఇచ్చిన నాపై మా అల్లుడి తమ్ముడు అబ్దుల్లా కత్తితో దాడి చేశాడని ఇజ్రా అరోపించారు. అందువల్ల పోలీసులు ఇద్దరిపైన కేసు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండు చేశారు.

## జర్నలిస్టులపై దాడి చేసిన.. మోహన్ బాబును అరెస్టు చేయాలి..

ఎమ్మిగనూరు , డిసెంబర్ 11 ప్రభాతవార్త: మీడియా ప్రతినిధులపై దాడి చేసిన సినీ నటుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు మంచు మోహన్ బాబును అరెస్టు చేయాలని ఏపియూడబ్ల్యూజే తాలుకా అధ్యక్షులు బి.శ్రీనివాసనాయుడు, పట్టణ అధ్యక్షుడు జిబీ.పరమేష్‌లు డిమాండ్ చేశారు. ఏపియూడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా కమిటీ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు తాలుకా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం మీడియా ప్రతినిధులపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందచేశారు. ఈకార్య క్రమంలో టివి-9 విలేకరి రామకృష్ణ, నూర్ అహ్మద్, తాలుకా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె రామకృష్ణ తదితరులు పాల్గోన్నారు.


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD**
**I. A. No. 3282 OF 2024 & I.A No. 3283 of 2024 IN S.A. No. 09 OF 2022**

1.Bharat mohan Singh, S/o. R. Bheemsingh,
2). Mrs. R.Jhansi Lakshmibhai, (Died)
Pasupula Village, Kurnool District.
...Petitioners / Applicants

**And**

1). Edelweiss Asset Reconstruction Company Ltd,
Represented by its Authorized Officer.
...Respondent/Respondent
2). Mr. M.Mahammad Javid,
Kurnool, Andhra Pradesh-518 002.
... Respondent/ Proposed Respondent No.2

**NOTICE**

To,
Mr. M.Mahammad Javid,
S/o. M.Basheer Ahmed,
Aged 49 years, R/o. House No.80-129-B-5-E,
Flat No.8, Fatima Manzil, Abbas Nagar,
Kurnool, Andhra Pradesh-518 002.
... Respondent/ Proposed Respondent No.2

With reference to the above cited subject this is to inform you that, aggrieved by the measures including the auction conducted by the Respondent Company against the alleged secured assets, the said Petitioners/Applicants have preferred to file the above S.A. before the Hon'ble Tribunal. Subsequently the Respondent No. 1 Company has informed the Hon'ble Tribunal with regard to the auction proceedings and furnished the details of auction purchaser. Upon the said information the Petitioners/Applicants have filed an application vide I.A to implead the auction purchasers & direction petitions as the Proposed RespondentNo.2 to the above S.A. after hearing the submission made by the counsel for the petitioners the Hon'ble Tribunal was pleased to direct the petitioners to take notice on Respondents and post the matter on 20.01.2025 for their appearance.

Take notice that in case of default the application will be heard and determined in your absence.

**Date:12.12.2024**

**S.SRIKANTH**
ADVOCATE
Counsel for the Petitioners/Applicants



**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**E-TENDER NOTICE**

E-Tenders are invited for **"Construction of the Toilets at Production Center, Gooty"**. The Bid may be Seen & downloaded from NSC portal/website https://indiaseeds.enivida.com and www.indiaseeds.com. The last date for submission of Bids is **02.01.2025 at 03.00 P.M. and will be opened on same day at 03.30 P.M.** The detailed terms and conditions can be seen from tender schedule / website. Any changes will be placed only on NSC web-site.

**F. No. 106/(Misc-Gooty)/Engg/**
**NSC: HYD/24-25**
**DATED: 12.12.2024**

**(Gajanand Singh)**
**REGIONAL MANAGER**

# బనగానపల్లెలో ప్రశాంతంగా.. ముగిసిన మెగా జాబ్‌మేళా

- మెగా జాబ్‌మేళాలో పాల్గొన్న 35 కంపెనీలు
- ముఖ్య అతిథిగా హాజరై జాబ్‌మేళాను ప్రారంభించిన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లెరూరల్, డిసెంబర్12, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ల ఆదేశాల మేరకు గురువారం బనగానపల్లె పట్టణంలోని యాగంటిపల్లె రహదారిలో గల నెహ్రూ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో రా ష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సహకారంతో మెగా జాబ్‌మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థ్రాయ్‌బాక్సింగ్ చైపర్సన్ బీసీ ఇందిరారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఇందులో దాదాపుగా 35 కంపెనీల్లో స్థానిక యువతకు వెయ్యికి పైగా ఉద్యోగావకాశాలు కలి ్పంచాలనే ఉద్దేశ్యంతో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఏర్పాటుచేసిన ఈ మెగా జాబ్‌మేళాకు అపూర్వ స్పందన లభించింది. ఉమ్మడి కర్నూలు జిల్లా నలుమూలల నుంచి నిరుద్యోగ యువతీ, యువకులు వందలాదిగా తరలివచ్చి ఈ మెగా జాబ్‌మేళాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువత వందలాదిగా జాబ్‌మేళాకు హాజరుకావడం చాలా ఆనందించదగ్గ విషయమన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతకు 20లక్షలు ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని ఆ దిశగా ప్రపంచ స్థాయి పరిశ్రమలు, పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయని ఆమె తెలిపారు. అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కృషితో విశాఖపట్నం ఏపీ ఐటీ డెవలప్‌మెంట్‌లో ఓ గేమ్ ఛేంజర్ కానుందని ఆమె అభిప్రాయపడ్డారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో అనేక చోట్ల స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటుచేసి యువతలో నైపుణ్యాలు పెంచి ఉద్యోగావకాశాలు కల్పించనున్నమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల ప్రతినిధులు, నెహ్రూ స్కూల్ డైరెక్టర్ కోడూరు రవితేజారెడ్డి, ప్రిన్సిపాల్ కోడూరు కమల్‌తేజారెడ్డి, పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ దుగ్గిరెడ్డి, రాయలసీమ సలాం, బచ్చు భాస్కర్, నిరుద్యోగ యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాల్లో మహిళలను వేదిస్తే.. చట్టప్రకారం చర్యలు

**నంద్యాల, డిశంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి**
సామాజిక మాధ్యమాల ద్వారా మహిళలు పిల్లలపై వేదింపులకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని నంద్యాల, పార్లమెంటు సభ్యులు భైరెడ్డి శబరి అన్నారు. గురువారం పార్లమెంటులో సామాజిక మాధ్యమాల ద్వారా మహిళలను వేదిస్తే ఎలాంటి చర్యలు తీసుకుంటారు అని ప్రశ్నించగా అందుకు కేంద్రసమాచార మంత్రిత్వ శాఖ సమాధానం ఇచ్చిందని అమె చెప్పారు. దీనితో యంపిడిల్లీ నుండి పోన్‌లో మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలల్లో మహిళలు చిన్నారులను వేదిస్తున్నారని వారి గౌరవ ప్రతిష్టను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం కఠినమైన చర్యలుతీసుకుంటుందన్నారు. సామాజిక మాధ్యమాల్లో మహిళలు చిన్నారులను వేదిస్తూ అప్రతిష్టపాలు చేసేవారిపై చట్టప్రకారము చర్యలు తీసుకోవచ్చని కేంద్రము స్పష్టము చేసిందన్నారు. సామాజికమాధ్యమాలను దుర్వినియోగముచేస్తూ ఇతరులను దూషించడము సహా సైబర్‌నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారము రాష్ట్రాలు చర్యలు తీసుకోవచ్చుని కేంద్రము స్పష్టము చేసిందన్నారుజ బారత న్యాయ సవితి 2023 చట్టం ప్రకారము సోషియల్ మీడియా సైకోలపై చర్యలు తీసుకోనే అదికారము రాష్ట్రాలకుఉందని



కేంద్రము స్పష్టం చేసిందన్నారు. మహిళలు పిల్లలు వ్యక్తిగత డేటా వ్యక్తిగత స్వేచ్ఛను హక్కులను కాపాడేందుకు డిజటిల్ పర్సనల్ డేటా ప్రొటక్షన్ యాక్ట్ 2023 అమలులో ఉందని యంపి బైరెడ్డిశబరి చెప్పారు.

# స్థానిక సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు సమన్వయంతో కృషిచేయాలి

– జడ్పీ డిప్యూటి సిఈఓ కె వెంకటసుబ్బారెడ్డి



**కర్నూలు రూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్తః** క్షేత్రస్థాయిలో స్థానిక సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో కృషిచేయాలని జిల్లా పరిషత్ డిప్యూటి సిఈఓ కె వెంకటసుబ్బారెడ్డి అదేశించారు. గురువారం కర్నూలు ఎంపీపీ హాల్ నందు కర్నూలు ఎంపీడీఓ రఘునాథ్ అధ్యక్షతన రెండురోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా జడ్పీ డిప్యూటి సిఈఓ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రతి గ్రామం గాంధీజీ కలలుగన్న సుభిక్షమైన పరిశుభ్రమైన గ్రామాలుగా తీర్చిదిద్దడానికి పేదరిక నిర్మూలన చర్యలు త్రాగునీరు, సాగునీరు సమృద్ధిగా గల గ్రామాలు ఆరోగ్యవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రతిశాఖ తనవంతు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేసే పథకాలు సమన్వయంతో అమలు అయ్యేటట్టు చూడాలని తెలిపారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం ద్వారా కన్వర్జేన్సీతో గ్రామ అభివృద్ధికై అవసరమైన పనులు మంజూరు అయ్యేటట్లు చూడాలని తెలియజేశారు. ఈశిక్షణ కార్యక్రమంలో కర్నూలు ఈఓఆర్డీ కె అనురాధ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రంగస్వామి, కరూ ్నలు పంచాయితీరాజ్ ఏఈ ముక్తార్ బాష, వెలుగు ఏపీఎం శ్రీనివాస్‌గౌడ్, పసుపుల సర్పంచ్ బొగ్గుల శీలమ్మ, దిన్నెదేవరపాడు సర్పంచ్ ఎం మాధవస్వామి, గొందిపర్ల సర ్పంచ్ శ్రీనివాసులు తదితర సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సంతృప్తి చెందేలా పనిచేయండి



**కర్నూలు మున్సిపల్, డిసెంబర్ 12, ప్రభాతవార్తః** ప్రభుత్వ సేవల కోసం సచివాలయాలకు వచ్చే ప్రజలు సంతృప్తి చెందేలా సిబ్బంది పనిచేయాలని, నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు సూచించారు. గురువారం ఎన్ఆర్ పేటలో 125, 126వ సచివాలయాలను కమిషనర్ అకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టిక, మూమెంట్ రిజిష్టర్‌లను కమిషనర్ పరిశీలించారు. ఎంఎస్ఎంఈ సర్వే పన్ను వసూళ్ళపై కమిషనర్ ఆరా తీశారు. సచివాలయానికి వచ్చేప్రతి పౌరుడు సంతృప్తి చెందేలా సేవలు అందించాలని కష్టతరమైన పనులు వుంటే జాప్యం చేకుండా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. సచివాలయ పరిసరప్రాంతం తప్పనిసరగా పరి శభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే జిల్లా కోర్టు, మున్సిఫ్ కోర్టుల ప్రాంగణాలను కమిషనర్ పరిశీలించారు. న్యావాదుల అభ్యర్థన మేరకు పార్కింగ్, ఫుట్‌పాత్ పారిశుద్ధ్య పనులకు సంబంధించి పలు ప్రతిపాదనలు రూపొందించాలని కమిషనర్ అధికారులను అదేశించారు. అనంతరం కొండారెడ్డి బురుజు, పెద్ద మార్కెట్, జమ్మిచెట్టు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. కార్యక్రమంలో ఆరోగ్యధికారి డా.విశ్వేశ్వర్‌రెడ్డి, డిఈఈ కృష్ణలత, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కెసికెనాల్‌లో ముసలి హల్‌చల్

- ప్రజలు, రైతులు కెసి కెనాల్‌లోకి వెళ్లరాదు
- మండల గ్రామ ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్టు అధికారుల సూచన



**పాములపాడు, డిసెంబర్ 12, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా పాములపాడు మండలంలో కెసి కెనాల్‌లో ముసలి హల్‌చేసో ్తంది. దాదాపు మూడు రోజులుగా ముసలి జాడలేదు. బుధవారం బనకచర్ల రెగ్యులేటర్ గేట్ల వద్ద హల్‌చల్‌చేసిన ముసలి వాటిని ఫారెస్టు అధికారులు ఎంత ప్రయత్నించినా దాని అచూకి లభించకపోవడంతో మండల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వివరాల్లోకి వెళ్లితే గత కొన్ని రోజులుగా తంగడంచే గ్రామం జాతీయరహదారిపై ముసలి రోడ్డుమీదకు వచ్చింది. దీంతో రోడ్డుపై ముసలిని చూసిన ప్రయాణికులు, స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. అక్కడి నుండి ముసలి అచూకి లభించలేదు. రెండు రోజుల తరువాత కెసికెనాల్‌లో సంచరిస్తు కనిపించింది. ఒక్కసారిగా రైతులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం తెలుసుకున్న ఫారెస్టు అధికారులు గాలింపుచేపట్టారు. ముసలి అచూకి లభించకపోవడంతో అధికారులు కెసి కెనాల్‌లోకి ప్రజలు, రైతులు వెళ్లరాదని కోరారు. కెసిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడం వల ్ల వాటిని గుర్తించలేకపోతున్నామని తెలిపారు. కెసికెనాల్‌లో మెట్లపై మహిళలు, బట్టలు ఉతకడానికి వెళ్లరాదని అదేశించారు. కెసి నీటి ప్రవాహాన్ని తగ్గించి త్వరలో ముసలిని పట్టుకునే ప్రయత్నంచేస్తామని ఫారెస్టు అధికారులు తెలిపారు.

# సకాలంలో పన్నులు వసూలు చేయాలి

**కర్నూలు మున్సిపల్, డిసెంబర్ 12, ప్రభాతవార్తః** నగర పాలక సంస్థకు సంబంధించి అస్తి, నీటి పన్నులను సకాలంలో వసూలు చేయాలని నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అధికారులను అదేశించారు. గురువారం స్థానిక ఎస్ బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగర పాలక సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులు, స్పెషల్ అఫీసర్లు అడ్మిన్లతో సమావేశం నిర్వహించారు. రోజువారి ప్రణాళికలు రూపొందించు కొని మొండి బకాయిలపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలని జాప్యం లేకుండా చట్టపరధిలో పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ద్వారా అనేక ప్రయోజనాలు : సబ్ కలెక్టర్

**ఆదోని, డిసెంబరు 12, ప్రభాతవార్త**
ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ద్వారా అనేక ప్రయోజనాలు పొందవచ్చని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని వివిఎస్‌వి ఫంక్షన్ హాల్ నందు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పొందడం ద్వారా పర్యావరణాన్ని కాపాడిన వారుగా మరియు విద్యుత్ బిల్లుల మీద ఒక కిలో వాట్ 120యూనిట్లకు రూ.1000లు వస్తుండగా సోలార్ ఏర్పాటు చేసిన తర్వాత వచ్చే బిల్లు రూ.338లు మాత్రమేనని ఏడాదికి రూ.8వేల వరకు పొదుపు చేసుకోవచ్చున్నారు. ఈ పథకం 2కెడబ్ల్యు సామర్థ్యం గల సిస్టమ్‌లకు సోలార్ యూనిట్ ధరలో 60శాతం మరియు 2 నుండి 3కెడబ్లు ్య సామర్థ్యం మద్య సిస్టమ్‌లకు అదనపు సిస్టమ్ ఖర్చులో 40శాతం సబ్సీడీని అందిస్తుందన్నారు. సబ్సీడీని 3కిలో వాట్ల సామర్థ్యానికి పరిమితం చేశారన్నారు. ప్రస్తుత బెంచ్




మార్క్ ధరల ప్రకారం దీని అర్థం 1కెడబ్ల్యు సిస్టమ్‌కు రూ.30వేలు, 2కెడబు ్ల్య సిస్టమ్‌లకు రూ.60వేలు మరియు 3కెడబ్ల్యు లేదా అంతకంటే ఎక్కువ సిస్టమ్‌లకు రూ.78వేలు సబ్సీడీ మంజూరు చేస్తుందన్నారు. అనంతరం ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ద్వారా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకున్న 3వాట్ల సద్వినియోగం చేసుకుని రూ.78వేల వరకు రాయితీ పొందిన శ్రీనివాసులు, భద్రమూర్తి, గోవిందరాజు, పురుషోత్తంలకు సబ్ కలెక్టర్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందచేసి అభినందిం‌ఆరు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాతీయ ఇందన పొదుపు వారోత్సవాలలో భాగంగా ఈ నెల 14 నుండి 20వరకు జరిగే కార్యక్రమాలకు సంబంధించి పోస్టర్/బ్యానర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణ, విద్యుత్ శాఖ ఎగ్జిక్యూ ్యటివ్ ఇంజనీర్ హరి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(టెక్నికల్) ఓబులేసు, అసిస్టెంట్ డైరెక్టర్ పురుషోత్తం, ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గంటా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న మంత్రి టీజీ భరత్



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 12, ప్రభాతవార్తః** అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రెండవ రోజు జిల్లా కలెక్టర్ల సదస్సులో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు.

# కార్మికుల ధర్నాకు బుట్టా రేణుక సంఘీభావం



**ఎమ్మిగనూరు క్రైం, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలో మునిసిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ చేపట్టిన ధర్నాకు ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసిపి ఇంచార్జీ బుట్టా రేణుక సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మునిసిపల్ ఇంజనీరింగ్ వర్కర్‌ల న్యాయపరమైన డిమాండ్లను కూటమి ప్రభుత్వం వెంటనే అంగీకరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ వైస్ ఛైర్మన్ నజీర్ ఆహ్మద్, పట్టణ అధికార ప్రతినిధి సునీల్ కుమార్, కౌన్సిలర్లు, ఇంచార్జీలు కొమ్ము రాజశేఖర్, పాల శ్రీనివాస రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీడీపీవో కార్యాలయానికి వాహనం ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోండి



**బనగానపల్లె, డిసెంబర్12, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయానికి జనవరి 2025 సంవత్సరం నుండి కారు లేదా బొలేరో వాహనం పెట్టవలెను. కనుక ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవలెనని సీడీపీవో ఉమామహేశ్వరమ్మ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా సీడీపీవో ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాలు బనగానపల్లె, కోవెలకుంట్ల, అవుకు, సంజామల, కొలిలిమిగుండ్ల మండలాలు మరియు జిల్లా కార్యాలయం వరకు తిరగవలసి ఉంటుందని ఆమె తెలిపారు. ప్రతినెల 25వేల కిలోమీటర్లు తిరగాల్సి ఉంటుందన్నారు. ప్రతినెల ప్రభుత్వం రూ.35వేలు మాత్రమే చెల్లించబడునని తెలిపారు. డీజిల్, డ్రైవర్ జీతం, వెహికల్ రిపేర్, ఫుడ్ డిపార్ట్‌మెంట్ వారికి ఎటువంటి సంబంధంలేదని బడ్జెట్ వచ్చేంతవరకు వేచి ఉండవలెనని ఆమె తెలిపారు. అలాగే ఎల్లో బోర్డు వాహనం ఉండవలెనని, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న డ్రైవర్‌ను పెట్టవలెనని, పూర్తి వివరాలకు బనగానపల్లె ఐసీడీఎస్ సీడీపీవో కార్యాలయంలో సంప్రదించాలని ఆమె తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈనెల 23వ తేదిలోపల వాహనానికి సంబంధించిన పత్రాలతో సీడీపీవో కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వాలని ఆమె తెలిపారు.

# నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్12, ప్రభాతవార్త**
శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు గురువారంనాడు కర్ణాటక వాస్తవ్యులు మల్లికార్జున సురనగి, లక్షీశ్వర్ గద్గ్ కుటుంబ సభ్యులు రూ.1,01,116/-ల విరాళమును పర్యవేక్షకులు మల్లికార్జునకు అందజేసారు. విరాళం అందజేసిన దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.



# వైకాపా నిర్వాహకంతోనే భూసమస్యలు తలెత్తాయి

– కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కోడుమూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త ః** గత వైకాపా ప్రభుత్వ నిర్వాహకంతోనే రైతులకు భూసమస్యలు తలెత్తాయని కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి ఆరోపించారు. గురువారం స్థానిక గ్రామ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్ భాగ్యరత్న అధ్యక్షతన రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. గత వైకాపా ప్రభుత్వ వైఖరి మూలంగా రైతులకు సంబంధించిన భూముల వివరాలల్లో అనేక అవకతవకలు జరిగాయన్నారు. ఆన్‌లైన్‌లో పొలం ఉంటే భూమి ఉండదు, భూమి ఉంటే ఆన్‌లైన్‌లో పొలం ఉండదని ఇలాంటి అవకతవకలతో రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారన్నారు. వీటిని కూటమి ప్రభుత్వం ప్రక్షాలన చేసేందుకే రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందన్నారు. ఈ సదస్సులలో వచ్చే భూ సమస్యలను తక్షణమే పరిక్షించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం కోడుమూరు సిపిఐ మిత్రబృందం నాయకులు బి.క్రిష్ణ, రాజు, శేషుకుమార్‌లు కోడుమూరు ప్రజల శాశ్వత మంచి నీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అసెంబ్లీలో తాగు నీటి సమస్యను లెవనెత్తారు అలాగే ఆ సమస్యలను పరిష్కరించే విధంగా నిధుల కేటాయింపుకు కృషి చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. అలాగే ప్రతి ఏటా రైతులకు పంటల పెట్టుబడులకు అందించే రైతు భరోసా సహాయంను అందించాలని, పట్టణంలో ఇంద్రజిత్ గుప్త కాలని వాసులకు ఇంటి పట్టాలు అందించాలని కూడా వారు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ సదస్సులో కోడుమూరు పట్టణంలోని 37 మంది రైతులు వారి సమస్యలపై అధికారులకు వినతులను అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, కోడుమూరు అగ్రికల్చర్ ఎడిఏ సాల్‌రెడ్డి, డిప్యూటీ తాహశీల్దార్ రామాంజినేయులు, విఆర్వోలు ఎల్లప్ప, నారాయణ, బీరప్ప, పరమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్య, స్థానిక టీడీపీ నాయకులు కె.యి మల్లికార్జునగౌడ్, బి.గోపాల్‌నాయుడు, ఎల్లప్ప నాయుడు, బ్రిటీష్ రాముడు, బడేసా గౌడ్, కౌలుట్ల, బలరామ్, ఇ.రవీంద్ర గౌడ్, జిల్లా మాలమహానాడు ప్రధాన కార్యదర్శి మునుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా స్థావరాలపై దాడులు

: 30 లీటర్ల నాటుసారా, ద్విచక్ర వాహనం స్వాదీనం



**ఆత్మకూరు, డిసెంబర్12, ప్రభాతవార్త:** నాటుసారా స్థావరాలపై దాడులు ప్రతి రోజు కొనసాగిస్తామని ఎక్సైజ్ ప్రోహిబిసన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.కిశోర్ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ పి.జగదీష్‌లు పేర్కొన్నారు. గురువారం నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్.రవికుమార్, జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.రాముడు ఆదేశాల మేరకు సిద్దాపురం గ్రామ సమీపంలో నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ నాటుసారాను రవాణ చేస్తున్న మాణిక్యల మహేష్, మాణిక్యల ప్రతాప్ అను ఇద్దరు వ్యక్తుల నుండి 30 లీటర్ల నాటుసారా, ఒక ద్విచక్ర వాహనము స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. నాటుసారా తయారి, అమ్మకాలకు పాల్పడితే తమ నెంబరులకు 9440902585, 9177299067, 8328307774 సమాచారం అందించాలన్నారు. ఈ దాడులో బాదుల్లా, రామచంద్రుడు, కృష్ణ ్ణుడు, తిక్కయ ్య, కానిస్టేబులు రామకృష్ణుడు, హెడ్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# మీర్జాపురంలో నాటుసారా తాగి వ్యక్తి మృతి



**కొలిమిగుండ్ల, డిసెంబర్12, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని మీర్జాపురం గ్రామంలో బుధవారం రాత్రి నాటుసారా తాగి రోడ్డు పక్కన పడిపోయి ఎవరు గుర్తించకపోవడంతో పిక్కిలి రొద్ద నాగన్న(60) అనే వ్యక్తి తెల్లవారేసరికి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామాల్లో నాటుసారా వ్యాపారం యథేచ్ఛగా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. అధికారులు సారాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు. మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న గ్రామ టీడీపీ నాయకుడు పోరెడ్డి చిన్నపురెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# భూ సమస్యల పరిష్కారం కోసం రెవిన్యూ సదస్సులు



**ఆళ్లగడ్డ, డిసెంబర్ 12, ప్రభాతవార్తః** గ్రామాల్లో రైతు భూముల సమస్యల పరిష్కారం కోసం రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆళ్లగడ్డ ఎమ్మార్వో జ్యోతిరత్నకుమారి తెలిపారు. గురువారం ఓబులంపల్లి గ్రామంలో గ్రామరెవిన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యలపై వచ్చిన ఆర్జీలను తహశీల్దార్ జ్యోతిరత్నకుమారి పరిశీలించి విచారణ చేసి త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ఆర్జీలనుసంబంధిత అధికారులకు పంపి అన్‌లైన్‌చేసి రిసిప్ట్ అందించారు. ఈసందర ్బంగా ఆమె మాట్లాడుతూ రైతు భూముల అన్‌లైన్‌లలో పొరపాట్లను సరిచేసి 45 రోజుల్లో అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అలాగే ప్రభుత్వ భూములు, చుక్కల భూముల సమస్యలను జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెల్లి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. జనవరి 8వ వరకు ఈ రెవిన్యూసదస్సులు జరుగుతాయని భూ సమస్యలున్న రైతులు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్థాయి టిడిపి నాయకులు, విఆర్ఓలు, ఆర్ఐ, మండల సర్వేయర్, రెవిన్యూసిబ్బంది అన్నిశాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ మద్యం.. పట్టివేత



## : నాటుసార పై దాడులు

**కర్నూలు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** కర్నూలు టౌన్ పరిధిలో బళ్ళారి చౌరస్తా వద్ద, ఆటో లో ఇద్దరు వ్యక్తులు మద్యం రవాణా చేయుచు పట్టుబడటం జరిగినది, వాటిని పరిశీలించగా తెలంగాణ మద్యం 06 బాక్సులు, కర్ణాటక మద్యం 09 బాక్సులు మొత్తం 15 బాక్సులలో రవాణా చేయుచుండగా మేము పట్టుకోవడం జరిగినది తదుపరి వారిని విచారించగా బోయ వెంకటేశ్వర్లు వద్ద తీసుకున్నట్లు చెప్పారు, బోయ వెంకటేశ్వర్లు కర్ణాటక నుంచి మద్యం కేసులను తీసుకొని వచ్చేవాడని విచారణలో తెలిసింది, అతనిని అరెస్టు చేయవలసివుంది. ఈ కేసులో అరెస్టు చేసిన వారి వివరములు 1) బిర్లా గేట్ కు చెందిన బోయ విజయ్, 2) బాలాజీ నగర్ కు చెందిన బోయ రంగన్న అరెస్ట్ చేసి రేమండ్ కు పంపడం జరిగింది మరియు 3)బోయ వెంకటేశ్వర్లు ఇంకా అరెస్టు కావలసి ఉంది మరియు మరో కేసులో 500 కేజిల నాటుసారాకు తయారుచేయుటకు ఉపయోగించు నల్ల బెల్లం మరియు 20 లీటర్ల నాటు సారాయి స్వాదీనము చేసుకొనబడింది మరియు ఈ యొక్క 500 కేజిల నల్ల బెల్లం మరియు 20 లీటర్ల నాటు సారాయి బంగారుపేటకు చెందిన నీలిశికారి మోతిది అని విచారణలో తెలిసినది, అతనిని అరెస్టు చేయవలసివుంది. ఈ దాడులలో కర్నూల్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్, ఎస్ ఐ రెహన బేగమ్, హెడ్ కానిస్టేబుల్లు వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ రామలింగయ్యా, చంద్రపాల్ పాల్గొన్నారు అని తెలిపినారు.